RNI TELTEL 2024/90138

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

వెలుగు




హైదరాబాద్ । మేడ్చల్ । రంగారెడ్డి । మహబూబాద్ । కరీంనగర్ । అదిలాబాద్ । మెదక్ । వరంగల్ । ఖమ్మం । నిజామాబాద్ । నల్లగొండ । భద్రాద్రి కొత్తగూడెం

ప్రధాన సంపాదకులు : కురిమిళ్ల చంద్రశేఖర్ గౌడ్

బుధవారం 25 - మార్చి - 2026 | సంపుటి : 05 | సంచిక : 007 | పేజీలు : 8 | వెల - 5

CIRCULATED IN HYDERABAD | MEDCHAL MALKAJGIRI | RANGAREDDY |KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | YADADRI BHUVANAGIRI | NALGONDA | NIZAMABAD | WARANGAL | MAHABUBABAD | MEDAK | ADILABAD | RANGAREDDY

CHIEF EDITOR: KURIMILLA CHANDRA SHEKAR GOUD

Wednesday 25 - 03 - 2026 | VALLUM - 5 | ISSUE 007 | PAGES - 8 | RS 5 /



2లో

## మెట్టు దిగని జీవన్ రెడ్డి!!

జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం

పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్

నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి

తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారన్న ఆవేదన

నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు

# త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

**కొనుగోలుదారు అఫిడవిట్ ఇస్తే సరిపోతుంది**

**దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీ.ఓ. 76**



2లో

**శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆనాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సాదబైనామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించిందని, కానీ 2020 ఆర్.ఓ.ఆర్. చట్టంలో పరిష్కారం మార్గం చూపించలేదన్నారు. భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని, అయితే కొనుగోలుదారు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫ్ఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధనను పొందుపరచడంవల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామని, ఈ మేరకు జీ.ఓ. 76 ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తును పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం లభించబోతుందని తెలిపారు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

అయితే, వర్షం కారణంగా ట్రాఫిక్ రద్దీ పెరిగింది. ముఖ్యంగా ప్రధాన రహదారులపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికల మేరకు రాబోయే గంటల్లో కూడా నగరంలో మరిన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని, వర్షం సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.





## కొలంబియాలో కుప్పకూలిన సైనిక విమానం..

### 66 మంది దుర్మరణం



కొలంబియాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. కొలంబియన్ వైమానిక దళానికి చెందిన ఓ విమానం ఈక్వెడార్ సరిహద్దు సమీపంలోని అటవీ ప్రాంతంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 66 మంది సిబ్బంది, ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు




# మట్టి మాఫియా!

ఖమ్మం చీఫ్ బ్యూరో సూర్యవెలుగు

ఇసుక డంప్‌లను తలపిస్తున్న మొరం నిల్వలు

ఏదులాపురంలో ప్రభుత్వ భూములే టార్గెట్?

అర్ధరాత్రి వేళ.. వందలాది టిప్పర్లతో అక్రమ రవాణా

ఒక్కో ట్రక్కు రూ.5 వేలకు పైనే..

మామూళ్ల మత్తులో మైనింగ్ అధికారులు?

2లో

## బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని

# బిఆర్ఎస్

ఏం తప్పు చేశామని

అంతలా విమర్శలు

విద్యార్థులకు అల్పాహారం

ఇవ్వడం తప్పా

మహిళలను కోటీశ్వరులను

చేయాలనుకోవడం తప్పా

బీమా పథకంలో

ఆదుకోవాలనుకోవడం

సరికాదా

బడ్జెట్ ప్రతులు చించి

ఎందుకు పారిపోయారు

గతంలో అసెంబ్లీలో

మాట్లాడే పరిస్థితి ఉండేదా

బడ్జెట్‌పై చర్చకు

సమాధానంలో

బిఆర్ఎస్‌పై భట్టి చురకలు

2లో



బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు

## తెలంగాణ రాజకీయాల్లో సంచలనం.

# కేటీఆర్‌తో కోమటిరెడ్డి సమావేశం

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం చోటు చేసుకుంది. అధికార పార్టీకి చెందిన కొమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రతిపక్ష నేత కేటీఆర్‌తో సుదీర్ఘంగా చర్చించడం సంచలనంగా మారింది. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ డైనింగ్ హాల్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఒకే టేబుల్‌పై



2లో

# ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్...

## పశ్చిమాసియా పరిస్థితులపై చర్చ

ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ఫోన్‌లో సంభాషించారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, వ్యూహాత్మకంగా కీలకమైన హోర్ముజ్ జలసంధిని తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించుకున్నారు. ఈ విషయాన్ని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ 'ఎక్స్' ద్వారా



2లో

# రెచ్చిపోతున్న మట్టి మాఫియా!

జిల్లాలోని ఏదులాపురం మున్సి పాలిటీ పరిధిలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. అక్రమార్కులు ఇసుక డంప్‌ల మాదిరిగానే పదుల సంఖ్యలో మట్టిని కూడా డంప్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములే టార్గెట్‌గా పెట్టుకొని.. ఎలాంటి అనుమతులు లేకుండా ఆ భూ ముల్లోని మట్టిని అర్ధరాత్రి వేళ వందల టిప్పర్లలో తరలిస్తూ.. ఖాళీ ప్రదే శాలు, వెంచర్‌లలో డంప్ చేస్తున్నారు. ఈ మట్టిని పగటిపూట వెంచర్లకు తరలిస్తూ అతి తక్కువ కాలంలో రూ.లక్షలు గడిస్తున్నారు. ఇంత జరుగుతు న్నా.. సంబంధిత మైనింగ్ శాఖాధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలు తున్నారన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

**ప్రభుత్వ భూములే లక్ష్యంగా..** మట్టి మాఫియాకు ప్రభుత్వ భూములే టార్గెట్‌గా మారాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ముత్తగూడెం, వెంకటగిరి, మద్దులపల్లి, తెల్దారు పల్లి, గొల్లగూడెం, రూరల్ మండలంలోని మంగళగూడెం, కస్నాతండా, వాల్యాతండా, ఆరెకోడు, వెంకటాయపాలెం తదితర గ్రామాల్లో ఈ మట్టి దందా జోరుగా సాగుతోంది. అర్ధరాత్రి సమయంలో వందల టిప్పర్లు, డంపర్లతో.. అక్రమార్కులు వేలాది ట్రిప్పుల మట్టి తోలకాలు సాగిస్తున్నారు. నిత్యం రాత్రి వేళల్లో పలు గ్రామాల మీదు గా లారీల్లో మట్టి తరలిస్తుండడంతో.. ఆయా గ్రామాల ప్రజలు కంటిమీద కునుకు లేకుండా భయంనీడన కాలం వెల్లదీస్తున్నారు. ఈ మాఫియా కం టికి కినిపించిన గుట్టలు, భూములను తెల్లవారేసరికి పిండిపారేస్తున్నారు.

**మట్టి మాఫియా కొత్త దందా** ప్రభుత్వ భూములు, గుట్టలే టార్గెట్‌గా పెట్టుకున్న మట్టి మాఫియా.. ప్ర స్తుతం సరికొత్త దందాకు తెర లేపింది. గతంలో ఎప్పటికప్పుడు గుట్టలనుంచి తవ్వి కావాల్సిన వారికి విక్రయించేవారు. ఇప్పుడు అక్రమార్కులు 'రూటు' మార్చారు. అర్ధరాత్రి సమయంలో వందల టిప్పర్లు, డంపర్లతో ముత్తగూడెం పరిధిలోని వెంచర్లలో, రాజీవ్‌స్వగృహ ప్రాంతంలోని ఖాళీ ప్రదేశంలో వేలాది ట్రిప్పుల మట్టిని డంప్ చేస్తున్నారు. ఈ మట్టి డంప్‌లు చూస్తే ఆశ్చర్యపోవాల్సిందే. ఒక్కో డంప్‌లో వేలాది ట్రిప్పుల మట్టిని దాచిపెడుతున్నారు. ఈ డంప్‌లే చిన్నపాటి గుట్టలను తలపిస్తున్నాయి. ఈ మట్టిని పగటిపూట ఖమ్మం, వరంగల్ క్రాస్‌రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లోని వెంచర్లు, ఇళ్లకు తరలిస్తున్నారు. ఒక్కో ట్రిప్పుకు రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా.. సంబంధింత మైనింగ్ శాఖాధికారులు ఇటు వైపు కన్నెత్తి కూడా చూడడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మాఫి యా ఇచ్చే ముడుపులకు కక్కుర్తిపడి అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మాఫియాతో ఎలాంటి ఒప్పందం లేకుంటే.. మైనింగ్ అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మైనింగ్ శాఖాధికారులు.. మట్టి మాఫియాపై దృష్టి సారించి, అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**మట్టి తవ్వడం నేరం: మైనింగ్ ఏడీ సాయినాథ్** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా మట్టి తీయడం నేరం. అలాంటి మట్టిని డంపింగ్ చేయడం తప్పు. ప్రస్తుతం ఈ మట్టి తోలకాలు, డంపింగ్ వ్యవహారాలు దృష్టికి రాలేదు. వెంటనే వాటిని పరిశీలించి చట్టప రంగా చర్యలు తీసుకుంటాం.



# మెట్టు దిగని జీవన్ రెడ్డి!!

తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళ్తున్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారడామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖయానించారు. ఇప్పటికే శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్‌లు ఓమారు జీవన్ రెడ్డితో భేటీ అయ్యారు. ఇక ఈ భేటీ అంనంతరం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. ఈ చర్చలు ఫలించలేదు. జీవన్‌రెడ్డి ఇంటిపై ఉన్న కాంగ్రెస్ ప్లేక్సీని అభిమానులు తొలగించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది పరిష్కారం లేని సమస్యగా మారింది.. సమస్యకు పరిష్కారం నా దగ్గర లేదు.. వారి దగ్గర కూడా లేదు. రేపు 10 గంటలకు కార్యకర్తలు అందరు భేటీ అవ్వండి. గార్డెన్‌కి రండి.. రేపు భవిష్యత్తు, పయనం ఎలా ఉంటుందో తెలియదు.. కాంగ్రెస్ పార్టీలో ఉండి స్వపక్షంతో యుద్ధం నేను చేయలేను. నేను నా నిర్ణయం రేపు ప్రకటించబోతున్న.. నా నిర్ణయం దైవ నిర్ణయంగా భావిస్తున్నా.' అని జీవన్‌రెడ్డి తెలిపారు. ఇక కాంగ్రెస్‌కు రేపు జీవన్‌రెడ్డి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది.

# బడ్జెట్‌ను కూడా జీర్ణించుకోలేని బిఆర్ఎస్

మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. గత పదేళ్లుగా ప్రతిపక్షంలో ఉన్న నాకు జరిగిన అవమానాలు రికార్డుల్లో స్పష్టంగా ఉన్నాయి. ప్రజల సమస్యల కోసం మైక్ అడిగితే ఇవ్వని వారు, నేడు మేము ప్రతి అంశానికి సమాధానం ఇస్తామన్నా వినకుండా పారిపోతున్నారని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక న్యాయం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, తమ ఆలోచనలన్నీ ప్రజల అవసరాల చుట్టూనే తిరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయం తీసుకుందని భట్టి తెలిపారు. ఏదైనా కారణంతో ప్రభుత్వ ఉద్యోగి మరణిస్తే ఆ కుటుంబం వీధిన పడకూడదన్న ఉద్దేశంతో రూ. 1.20 కోట్ల ప్రమాద భీమా కల్పించామని, దీనివల్ల 7.50 లక్షల కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని వివరించారు. గతంలో ఉద్యోగులను హౌస్ అరెస్టులు చేసి, భయం భయంగా బతికించిన బీఆర్ఎస్ నేతలకు ఈ సంక్షేమం ఇష్టం లేకే సభను వీడారని విమర్శించారు. పేద విద్యార్థులు ఖాళీ కడుపుతో బడికి రావద్దన్న ఆలోచనతో పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టామని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగిజావ అందించాలని నిర్ణయించామన్నారు. అంతేకాకుండా, ఇంటర్ విద్యార్థులకు కూడా మొట్టమొదటిసారి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయబోతున్నామని, ఈ అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం బ్జడెట్ కాగితాలు చించి చెవిలో పెట్టుకుని వెళ్ళిపోయారని ఎద్దేవా చేశారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని చెబుతూ, ఉచిత విద్యుత్ అనేది కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు రూ. 14 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని, గత ప్రభుత్వంలాగా ఓట్ల కోసం ఔటర్ రింగ్ రోడ్డును కుదువబెట్టి డబ్బులు పంచే సంస్కృతి తమది కాదని హితవు పలికారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటామని భరోసా ఇచ్చారు. మత, ప్రాంత భేదం లేకుండా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ. 5 లక్షల ప్రమాద భీమా కల్పించామని, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాల కోసం రూ. 50 వేల కోట్లు కేటాయించామని భట్టి విక్రమార్క వివరించారు. వ్యక్తులుగా తాము చిన్నవాళ్ళం కావచ్చు కానీ, తాము చేపట్టిన ప్రజాస్వామ్య పక్రియను మన్నించి చర్చలో పాల్గొనాల్సింది పోయి, 'ఆడలేక మధ్యలో ఓడు' అన్నట్టుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు కోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని ఆయన ప్రసంగాన్ని ముగించారు.

## త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాలల్లో ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతీ సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ కేటాయించడం జరిగిందని అన్నారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో ప్రతీ జిల్లలో 70 గ్రామాల్లో భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దశల వారిగా భూ సర్వే నిర్వహించి భూధార్ ను ఇస్తామని, రాష్ట్రం లోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చేలిపారు. ధరణి పోర్టల్ లోని లోసగులను ఆసరాగా చేసుకొని కొంత మంది మీ–సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని తెలిపారు. తప్పుచేసిన వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేస్తామని ప్రకటించారు. ఇందులో అధికారుల పాత్ర ఉంటే ఏ స్థాయిలో ఉన్నా కూడా ఉపేక్షించబోమని తెలిపారు. శాసన మండలిలో సభ్యులు తాతా మధుసుదన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఆనాడు ధరణి పోర్టల్ ను నాలుగు గోడల మధ్య ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి తీసుకొచ్చారని, దీని వల్లే కొత్తగా భూ సమస్యలు పుట్టుకొచ్చాయని విమర్శించారు. ధరణి పోర్టల్ లో 40, 41 మాడ్యుల్స్ ఉంటే భూ భారతి పోర్టల్ లో 6 కు కుదించామని, ధరణి పోర్టల్ ను అర్ధరాత్రి ఒక్కరోజు మార్చేది కాదని, దశలవారీగా మార్పులు చేసుకుంటూ వస్తున్నామని, ఈ ఏప్రిల్ చివరి నాటికి పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ ను తెస్తామని తెలిపారు.

## తెలంగాణ రాజకీయాల్లో సంచలనం.

కూర్చుని లంచ్ చేయడం చర్చనీయంశంగా మారింది. ఈ సందర్భంగా దాదాపు రెండు గంటల పాటు వారిద్దరూ ప్రత్యేకంగా సమావేశం కావడం అంరదినీ ఆకట్టుకుంది. లంచ్ పూర్తయిన తర్వాత కూడా వారు అక్కడే రెండు గంటల పాటు ఏకాంతంగా చర్చలు జరపడం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. మాట్లాడుకుంటున్నంత సేపు కూడా ఇద్దరూ నవ్వుతూ ఒకరిని గురించి ఒకరు పొగుడుతూ ఉండటం కనిపించింది. కాగా గత కొంతకాలంగా తనకు మంత్రి పదవి ఇవ్వకపోవడం పై రాజగోపాల్ రెడ్డి అధిష్టానంపై కోపంగా ఉన్న ఆయన కేటీఆర్‌తో భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. కాగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ---మంత్రి పదవి ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చిందన్నారు. అధిష్టానం ఇపుడు ఏం చేస్తుందో తెలియదన్నారు.---నేను మంత్రి పదవి కోసం పాకులాడడం లేదని రాజగోపాల్ రెడ్డి తెలిపారు.నాకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ కి, ప్రభుత్వానికి మంచిపేరు -వస్తుంది అన్నారు. నాకు రేవంత్ రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదన్న రాజగోపాల్ రెడ్డి నిన్న సీఎంతో భేటీ కాలేదని, ఎదురుపడితే పలకరించుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే తన లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు పార్టీకి అవసరమని కోమటిరెడ్డి తెలిపారు. అంతేకాక మాజీమంత్రి కేటీఆర్‌తో సమావేశం వివరాలు మాట్లాడుతూ ఇవాళ కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానని వివరించారు. 2018 ఎన్నికల్లో 88 సీట్లు వచ్చిన తర్వాత కూడా 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకోవడం తప్పని కేటీఆర్‌కు చెప్పానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొనడం గమనార్హం

## మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

### క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు
### క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ,ఎస్టీ హక్కులు ఉండవు
### హిందువుల,సిక్కు, బౌద్ధ మత్‌స్థులకే కుల హక్కులు
### ఎపి హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు

మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

## కొలంబియాలో కుప్పకూలిన సైనిక విమానం..

కోల్పోయారు. మృతుల్లో సైనిక సిబ్బందితో పాటు వారి కుటుంబసభ్యులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. కాగా, ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 120 మంది ఉన్నారని సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన అధికారులు పలువురిని కాపాడినట్లు తెలుస్తోంది.విమానం భూమిని ఢీకొట్టడానికి ముందు గాల్లోనే అదుపు తప్పి వేగంగా పల్టీలు కొడుతూ కిందకు పడిపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. స్థానికులు తీసిన వీడియోలో ఈ భయానక దృశ్యాలు రికార్డ్ అయ్యాయి. విమానం కూలిన వెంటనే భారీగా మంటలు చెలరేగడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఇంజిన్‌లో సాంకేతిక లోపం లేదా ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్లే ఈ ఘటన జరిగి ఉండవచ్చని నిపుణులు అనుమానిస్తున్నారు. కొలంబియా ప్రభుత్వం ఈ ప్రమాదంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. ఘటనా స్థలంలో విమాన బ్లాక్ బాక్స్ కోసం అధికారులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ విషాద ఘటనపై కొలంబియా అధ్యక్షుడు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంతో దేశంలో విమాన ప్రయాణాల భద్రతా ప్రమాణాలు, పాత విమానాల నిర్వహణపై మరోసారి విస్తృత చర్చ మొదలైంది.

## అంబేడ్కర్ ఓవర్సీస్ పథకంతో 2వేల మందికి లబ్ది

### అసెంబ్లీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెల్లడి

విదేశీ విద్య ఉపకార వేతనాల పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. 2023 నుంచి ఇప్పటి వరకు అంబేడ్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా సుమారు 2వేల మంది విద్యార్థులకు విదేశీ విద్య ద్వారా ఉపకార వేతనాలు చెల్లించామని చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. దీనికోసం ఇప్పటి వరకు రూ.607 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. విదేశాల్లో చదువుకునే వారికి ఈ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందని చెప్పారు. అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ 2025 అక్టోబర్‌లో విదేశీ విద్య ఉపకార వేతనాలు ఇస్తామని చెప్పినా ఇవ్వలేదన్నారు. విదేశాలకు వెళ్లిన విద్యార్థులు దీనికోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. అక్కడ ఫీజులు కట్టలేక.. ఇక్కడికి రాలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం దీన్ని ప్రాధాన్య అంశంగా తీసుకుని అమలు చేయాలని కోరారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ విదేశీ విద్య ఉపకార వేతనాలు ఎస్సీ వర్గాలకే మేలు చేస్తాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ఎ÷–లాన్‌ను వంద శాతం అమలు చేయాలని.. దీంతో ఆయా వర్గాలకు న్యాయం జరగుతుందని చెప్పారు. ఇప్పటి వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదని.. కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయడం లేదన్నారు. మాల, మాదిగలకు వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పినా.. ఇప్పటి వరకు దానికి సంబంధించిన విధి విధానాలు రూపొందించలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

## ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్...

ధృవీకరించారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతికి దారితీసిన ఫిబ్రవరి 28 దాడుల తర్వాత పశ్చిమాసియాలో సంక్షోభం తీవ్రమైంది. అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడులకు ప్రతిగా ఇరాన్.. ఆయా దేశాల స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచ మార్కెట్లు ఒత్తిడికి గురవుతుండగా, ఇంధన ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో మోదీ, ట్రంప్ మధ్య ఫోన్ కాల్ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా, ఒకరోజు ముందే భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఫోన్‌లో మాట్లాడుకున్నారు. పశ్చిమాసియా సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా ఇంధన భద్రతపై చూపుతున్న ప్రభావం గురించి చర్చించామని జైశంకర్ తెలిపారు. పరస్పర ప్రాధాన్యత కలిగిన అంశాలపై కలిసి పనిచేయాలని ఇరుపక్షాలు అంగీకరించినట్లు అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది భారత్‌లో జరగనున్న క్వాడ్ సదస్సు నేపథ్యంలో ట్రంప్ పర్యటించే అవకాశం ఉన్న సంగతి తెలిసిందే.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## డిమాండ్లు నెరవేర్చే వరకు ఉద్యమం ఆగదు

**నర్సింహులపేట మార్చి 24 సూర్య న్యూస్ :-** నర్సింహులపేట మండల కేంద్రంలో ఆశా వర్కర్ల వినూత్న నిరసన ఇంటింటికీ భిక్షాటన **నర్సింహులపేట:** ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో ఆశా వర్కర్లు వినూత్న నిరసన చేపట్టారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు మండల కేంద్రంలోని దుకాణాలు, ఇళ్ల వద్దకు వెళ్లి భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కనీస వేతనం అమలు చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం వంటి డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేయాలి** ఆశా వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.18 వేలుగా నిర్ణయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500ను వెంటనే అమలు చేయాలని, ఆశా వర్కర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే ఉద్యోగ భద్రతతో పాటు రూ.50 లక్షల బీమా సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



**ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిరసన** కరోనా సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలు అందించినప్పటికీ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వలేదని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో మండలంలోని ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధీనగర్ రోడ్డులో డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్



**కొండమల్లేపల్లి మార్చ్24 సూర్య న్యూస్:-** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్ర గ్రామపంచాయతీలో డ్రైనేజీ పనులను గ్రామపంచాయతీ సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ చిన్న భిన్నంగా ఉందని ఒక ప్లానింగ్ ప్రకారం జేపీ దగ్గరి నుండి ఏడో వార్డు ప్రభుత్వ పాఠశాల వరకు మొత్తం డ్రైనేజీ ని కంప్లీట్ చేయడానికి పూర్తి ప్రణాళికతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ డ్రైనేజీ పనులు 7, 8,9,10 వార్డులలో ప్రస్తుతం పనులు మొదలు పెట్టినట్లు ఈ పనులు పూర్తి అయ్యాక మరికొన్ని వార్డుల్లో పనులు చేయడం జరుగుతుందని అన్నారు. సర్పంచ్ తో పాటు వసుకుల శ్రీను తదితరులు ఉన్నారు.

# నేడే కొండమల్లేపల్లి పశువులసంత బహిరంగ వేలం

### బహిరంగ వేలంలో పాల్గొనుటకు 25 మంది సుముకుత
### బహిరంగ వేలం పారిదర్శకంగా నిర్వహిస్తామన్న సర్పంచ్
### అప్సెట్ ప్రైస్ వేలం కు ముందే సీల్ తీసి వెల్లడిస్తాం అన్న కార్యదర్శి



**కొండమల్లేపల్లి మార్చ్24 సూర్యన్యూస్ :-** నల్లగొండ జిల్లాలోని అతిపెద్ద పశువుల సంత కొండమల్లేపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఆ పశు వుల సంత కాంట్రాక్టు ఈ నెల చివరితో ముగుస్తుండడంతో ఏప్రిల్ నుండి తిరిగి మార్చి వరకు పశువుల సంత కాంట్రాక్టు వేలం వేయడానికి నేడు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఇటీవల గ్రామ పంచాయతీ ప్రకటించిన విషయం విధితమే. నేడు జరిగే పశువుల సంత బహిరంగ వేలంలో పాల్గొనేవారు నిన్న సాయంత్రం వరకు 10 లక్షల రూపాయల డీడీలు చెల్లించవలసి ఉండడంతో ఈ బహిరంగ వేలంలో పాల్గొనుటకు 25 మంది సభ్యులు 10 లక్షల రూపాయల డీడి తో పాటు గ్రామపంచాయతీ సూచించిన సర్టిఫికెట్లు సైతం గ్రామపంచాయతీలో అందించారు. నేడు జరిగే బహిరంగ వేళలో 25 మంది పాల్గొనుటకు హరులని గ్రామపంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి గ్రామపంచాయతీలో వెల్లడిస్తూ నోటీస్ బోర్డ్ పై వారి పేర్లను అంటించారు. గ్రామ పంచాయతీలుకి వేలంలో పాల్గొనుటకు కొందరు సభ్యులు 10 లక్షల రూపాయల డీడీలు తీసుకొని గ్రామ పంచాయతీకి చేరుకోగా గ్రామపంచాయతీ కార్యదర్శి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు రాకపోవడంతో సర్పంచికి కొందరు సభ్యులు ఫోన్ ద్వారా ఫిర్యాదు అందించడంతో సర్పంచ్ హుటా హుటిన గ్రామ పంచాయతీకి చేరుకొని గ్రామపంచాయతీ సిబ్బందికి డీడీలు తీసుకోవాలని సూచించడంతో కొంత అసహనం సద్దుమణిగినది. పశువుల సంత కాంట్రాక్టు బహిరంగ వేళలో గ్రామపంచాయతీ అనుసరిస్తున్న తీరు కొద్ది ప్రశ్నార్ధకంగా అనుమానాలు రేకెత్తిస్తున్నది.

# క్షయ రహిత జిల్లా కోసం కృషి చేద్దాం



## హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**హనుమకొండ టౌన్ మార్చి 24 సూర్య న్యూస్:-** హనుమకొండ జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. హై రిస్క్ ఉన్న గ్రామాలలో స్క్రీనింగ్ పరీక్షల నిర్వహించాలని అన్నారు. వంద శాతం స్క్రీనింగ్ పరీక్షలు జరగాలన్నారు. టీబీ బారిన పడిన వారికి ప్రభుత్వంతో ప్రైవేట్ ఆస్పత్రులు, ఉద్యోగుల నుండి పౌష్టిక ఆహారం కలిగిన న్యూట్రిషన్ కిట్లను అందజేయడం అభినందనీయమన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ కీలకపాత్రను పోషించాలన్నారు. వచ్చే ఏడాది ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం నాటికి హనుమకొండ జిల్లాను టీబీ ముక్త్ జిల్లాగా చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని, అందుకు కృషి చేయాలని కోరారు. టిబి వ్యాధి లక్షణాల బారిన పడి నిర్ధారణ అయిన వారు ఆరు నెలలపాటు సరైన మందులు, పౌష్టిక ఆహారం తీసుకున్నట్లయితే వ్యాధి నుంచి కోలుకోవచ్చని అన్నారు. అందరూ ఆలోచించి కలిసి పనిచేస్తే టీబీ నివారించవచ్చునని పేర్కొన్నారు. కొన్ని గ్రామాలలో వంద శాతం స్క్రీనింగ్ చేయడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో టీబీ నియంత్రణకు కృషి చేస్తామని అధికారులు, ప్రజలతో జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా 630 మంది టీబీ చికిత్స తీసుకుంటున్న వారికి న్యూట్రిషన్ కిట్స్ అందించిన ఆదిత్య హాస్పిటల్,ఇండియన్ రెడ్ క్రాస్ ,చక్రవర్తి హాస్పిటల్,ప్రతిమ రిలీఫ్ , ప్రశాంతి హాస్పిటల్,శ్రీ చక్ర ఆస్పత్రుల వారికి, అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందించి ఇతరులు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలన్నారు. టీబీ చాంపియన్ లు, టీబీ నియంత్రణ లో కృషిచేసిన సిబ్బందికి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు.ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ మాట్లాడుతూ టీబీ లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా డాక్టర్ల వద్ద పరీక్ష చేయించుకుని నిర్ధారణ అయితే చికిత్స తీసుకోవాలని, చికిత్స కాలంలో మంచి పోషకాహారం తీసుకోవాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ రెండవ దశ కార్యక్రమంలో 100 రోజుల క్యాంపెయిన్ ను మంగళవారం రోజు ప్రారంభించారు.

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ** రాష్ట్రవ్యాప్తంగా వివిధ అంశములను దృష్టిలో పెట్టుకొని 2,492 గ్రామాలను హైరిస్క్ గ్రామాలుగా గుర్తించగా మన జిల్లాలో 25 గ్రామాలను హై రిస్క్ గ్రామాలుగా గుర్తించడం జరిగినది. ఈ గ్రామాలలో వంద రోజులలో 14 సంవత్సరంలు పైబడిన వారందరినీ పరీక్షించి, ఎక్స్రే, సిబి నాట్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2025 సంవత్సరంలో 1614 టీబీ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందించడం జరిగింది.1416 మందికి చికిత్స పూర్తి కావడం జరిగింది. అలాగే 252 మందికి నిక్షయ్ పోషన్ యోజన ద్వారా ప్రతినెల 1000 రూపాయలు చొప్పున ఆరు నెలల కాలం పాటు అందించడం జరిగిందన్నారు. జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు జిల్లాలో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమ వివరాలను , ఇది వ్యాధి లక్షణములను తీసుకోవాల్సిన జాగ్రత్తలను చికిత్స గురించి మాట్లాడడం జరిగింది.మంగళవారం రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన స్పెషలిస్ట్ వైద్యుల శిబిరంలో 6 విభాగముల స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య సేవలు అందించడం జరిగింది. అలాగే అవసరమైన వారికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి , డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. ప్రదీప్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి,ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ లు శ్రీనివాస్, రుబీనా,మెడికల్ ఆఫీసర్ డా. స్పందన,జిల్లా మాస్ మీడియా అధికారి వి.అశోక్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# భీమన్నను దర్శించుకున్న విజిలెన్స్ ఎస్పీ



**వేములవాడ టౌన్ మార్చ్ 24 సూర్యా న్యూస్ :-** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి చేరుకున్న ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈవో ఎల్.రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# జన గణనలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
### వరంగల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో జన గణన ఛార్జ్ క్లర్క్, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**హనుమకొండ టౌన్ మార్చి 24 సూర్య న్యూస్:-** గణన చేయడంలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.

మంగళవారం వరంగల్ ఎంజీఎం సర్కిల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో మే నెలలో చేపట్టనున్న జన గణన కార్యక్రమానికి సెన్సస్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మే నెల 11 నుండి జనగణన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన పూర్తి చేసేందుకు అదనంగా టెక్నికల్ అసిస్టెంట్లను పిలిచామని తెలిపారు. జన గణనకు సంబంధించిన అంశాల పట్ల మూడు రోజులపాటు అవగాహన కల్పించి తుది పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. పరీక్ష ఆధారంగా ఎంపిక చేసిన వారిని మండలాలకు కేటాయిస్తామన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో జన గణనకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహనను పెంపొందించుకోవాలన్నారు. సిఎంఎస్ఎస్ పోర్టల్ లో జన గణనకు సంబంధించిన వివరాలను ఎలా నమోదు చేయాలి, తదితర అంశాలను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. జన గణనకు సంబంధించిన అన్ని అంశాల పట్ల క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో అందించే మెటీరియల్ ను పరిశీలించాలన్నారు. జనగణన నవీకరణ( అప్డేషన్ ) జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ సందర్భంగా జనగణన జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు, హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎస్ ఓ రాం దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 18న హసన్పర్తిలో హిందూ సమ్మేళనం

### హిందూ సమ్మేళన సన్నాహక సమావేశంలో హసన్పర్తి నూతన హిందూ సమ్మేళన కమిటీ వెల్లడి



**హనుమకొండ టౌన్ మార్చి 24 సూర్య న్యూస్:-** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నూరు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ సమ్మేళనాలు నిర్వహించడం జరుగుతుందని ఈ సమావేశంలో ఆర్ ఎస్ ఎస్ మహానగర సంపర్క ప్రముఖ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మంద శ్రీనివాస్ పాల్గొని సందేశం తెలిపారు.ఇందులో భాగంగా హసన్పర్తి నగర బస్తి హిందూ సమ్మేళన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా తలకొక్కల సుభాష్, గౌరవ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి, ఉపాధ్యక్షులు తాళ్ల శ్యాంసుందర్, లింగారెడ్డి, గంట నాగేష్, తాళ్ల సంపత్, దాట్ల సునీల్, మానుపాటి తిరుపతి, కోశాధికారి చెన్నూరి రవీందర్, సత్కూరి సంతోష్, ప్రధాన కార్యదర్శులు పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరిశంకర్ కార్యదర్శులు మానుపాటి తిరుపతి, వేల్పుల మహేందర్, నలిగేటి అనిల్ కుమార్, పాపిశెట్టి అభిలాష్, కర్ణ కంటి రాకేష్, ఇమ్మడి కరుణాకర్, మట్టెడ సుమన్, మారం తిరుపతి, కోడెం సందీప్,మౌటం కిరణ్ కుమార్, గౌరవ సలహాదారులు గురుమూర్తి శివకుమార్, పాపిశెట్టి శ్రీధర్, కందుకూరి చంద్రమోహన్, శీలం పృథ్వీరాజ్, పి.ఆర్ రెడ్డి, కనిపర్తి కిరణ్, పుల్లదుర్గారాం, బొక్క కుమారస్వామి హిందూ సమ్మేళన కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఏప్రిల్ 18వ తేదీన హసన్పర్తి ప్రాంగణంలో అంగరంగ వైభవంగా హిందూ సమ్మేళనం నిర్వహించుకోబోతోందని నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ బృందం నిర్ణయించింది. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటిమిట్టలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. గర్భాలయంలో సీతారామలక్ష్మణమూర్తులను, ముఖ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీమన్నారాయణ, హనుమంతుడు, రంగ మండపంలో జయవిజయులు, గరుడాళ్వారు, బలిపీఠం, ధ్వజ స్తంభాన్ని, భక్త సంజీవరాయ స్వామి ఆలయాన్ని, పవిత్ర జలాలతో శుద్ధి చేశారు. రామయ్య క్షేత్రంలో పూజలు చేశారు. అనంతరం సుగంధ ద్రవ్యాల మిశ్రమాన్ని గోడలకు లేపనం చేశారు. రామయ్య దర్శనాన్ని ఉదయం 8.30 గంటల నుంచి ఆపేశారు. ప్రత్యేక పూజల అనంతరం ఉదయం 11.30 గంటలకు అనుమతి ఇస్తామని అధికారులు తెలిపారు. డిప్యూటీ ఈవో ప్రశాంతి, డీఈ నాగరాజు, ఆలయ పర్యవేక్షకుడు హనుమంతయ్య, తనిఖీ అధికారి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలకు చట్టబద్ధతను వదలిపెట్టబోం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్లించేందుకు ఎన్ని ప్రయత్నాలుచేసినా, ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత అంశాన్ని తాము వదలిపెట్టబోమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అసెంబ్లీ లాబీలో.. ఫార్ములా-ఈ రేసు, టీడీఆర్ ప్రక్రియ, నియోజకవర్గాల పునర్విభజన వంటి పలు అంశాలపై స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రతిపక్షంపై అక్రమ కేసులు బనాయిస్తోందని మండిపడ్డారు. ఫార్ములా-ఈ రేసు వ్యవహారంలో అభూత కల్పనలు సృష్టిస్తోందని విమర్శించారు. “ఈ ప్రాజెక్టు వల్ల వారం రోజుల్లోనే రాష్ట్రానికి రూ.700కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందని అంతర్జాతీయ సంస్థలే నివేదికలిచ్చాయి. మేము పంపిన రూ.45కోట్లు అక్కడి బ్యాంకులో భద్రంగా ఉన్నాయి. కానీ ప్రభుత్వం మాత్రం రూ. 700 కోట్ల కుంభకోణం అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది.” అని ఆయన వివరించారు. రాష్ట్రంలో టీడీఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) పేరిట అతిపెద్ద కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. టీడీఆర్ ప్రక్రియను సీఎం రేవంత్ తన కుటుంబానికి ఓ ‘ఏటీఎం’లా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామని హెచ్చరించారు. **భోజనం.. బొర్రల గురించే మాటలు..కేటీఆర్ ఛలోక్తి** అసెంబ్లీ లాంజ్‌లో భోజనాల సమయంలో కేటీఆర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌లు కలిసి భోజనం చేయడం రాజకీయంగా ఆసక్తిని రేపింది.

సూర్య

బుధవారం 25 - 03 -2026

# క్షయ (టి.బి) రహిత జిల్లాగా మార్చడానికి వైద్య, ఆరోగ్యశాఖ కృషి








**ముస్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి**

**క్షయ వ్యాధికి క్రమం తప్పకుండా మందులు తీసుకుంటే పూర్తిగా తగ్గిపోతుంది**

**గ్రామాలలో 100 రోజులు టీబీ పర్యవేక్షణ**

**వ్యాధి లక్షణాలు ఉంటే ఉచితంగా పరీక్షలు మందులు పంపిణీ**

**20 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ**

**టిబి అవగాహనపై భువనగిరిలో భారీ ర్యాలీ**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 24 సూర్యా న్యూస్** యాదాద్రి భువనగిరి జిల్లాను క్షయ (టీబీ) రహిత జిల్లాగా మార్చటానికి వైద్య ఆరోగ్యశాఖ చేస్తున్న కృషి అభినందనీయమని భువనగిరి ముస్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి, వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల తెలిపారు. ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం (టి.బి) సందర్భంగా మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీని భువనగిరి ముస్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ లు జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ప్రారంభమై జగదేకపూర్ చౌరస్తా వరకు కొనసాగింది. ప్లకార్డులు ప్రదర్శించి టి.బి పై ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం 100 రోజులు టి.బి ముక్త భారత్ అభియాన్ లో భాగంగా "టి.బి ఎలిమినేషన్" మిషన్ ను వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల, జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. మనోహార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్. ఎం.మనోహార్, మాట్లాడుతూ, ప్రజల్లో క్షయ వ్యాధిపై విస్తృత అవగాహన కల్పించి, వ్యాధి లక్షణాలున్న వారు పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నట్టయితే పూర్తిగా తగ్గిపోతుందని, ప్రభుత్వం ఉచితంగా మందులు ఇస్తుందని తెలియజేశారు, ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.రోటరీ క్లబ్ సహకారంతో 20 మంది పేద క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార (న్యూట్రిషన్) కిట్లను చైర్మన్ శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. మనోహార్, జిల్లా ప్రోగ్రాం అధికారి డా. ఎన్ . వంశీకృష్ణ, డిప్యూటీ డియంహెచ్ డా. యశోధ, డా. సుమన్ కళ్యాణ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు పి. రాజేశ్వర్ రావు, మాజీ అధ్యక్షులు,నర్సింగ్ రావుల చేతుల మీదుగా న్యూట్రిషన్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ,క్షయ వ్యాధి నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని,టి.బి రహిత జిల్లాగా రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని పిలుపునిచ్చారు. టి.బి ప్రారంభ దశ లక్షణాలను గుర్తించి అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. టి.బి ముక్త భారత్ లో భాగంగా గ్రామంలో 100 రోజులు టి.బి పర్యవేక్షణ, ఎక్స్ రే ద్వారా వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి ఉచితంగా చికిత్స, మందులు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులైన డా. రామకృష్ణ, డాక్టర్ యశోద,డా. వీణా, డాక్టర్ సుమన్ కళ్యాణ్, డాక్టర్ వంశీకృష్ణ, వైద్య అధికారులు డా. నిరోషా, డా. నితీషా, జిల్లా ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ గిరిబాబు, స్కిడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది, రోటరీ క్లబ్ మాజీ సెక్రటరీ సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు మంచి కంటి వెంకటేశం, మాజీ కౌన్సిలర్ బాలయ్య, కౌన్సిలర్లు, సభ్యులు ఎం.డి. చాంద్, క్షయ నివారణ ఐసీటీసీ , వైద్యశాఖ సిబ్బంది, మెడికల్, నర్సింగ్ విద్యార్థులు, ఐ ఎం ఏ భువనగిరి శాఖ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల్ సెట్ లో చర్లపల్లి ఆణిముత్యాలు

**ఫలితాలు ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనం**

**ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్**




**హనుమకొండ టౌన్ మార్చి 24 సూర్య న్యూస్:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 22వ తేదీన 5వ తరగతి ప్రవేశ పరీక్ష కోసం గురుకుల్ సెట్ ను నిర్వహిస్తుంది. గురుకుల సెట్ ఫలితాలను మంగళవారం రోజు మధ్యాహ్నం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ విడుదల చేశారు. నడికూడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల నుండి 16 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాయగా 15 మంది అర్హత సాధించి మండలంలోనే అగ్రగామిగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ చర్లపల్లి విద్యార్థుల చదువు, కృషి, పట్టుదలకు, ఉపాధ్యాయుల పనితీరుకు ఈ ఫలితాలు నిదర్శనం అని, గత ఏడాది లాగే ఈసారి కూడా గురుకుల సెట్ లో ఈ హవా కొనసాగిందని అన్నారు. అర్హత సాధించిన తనుశ్రీ, అశ్లేష, అంజలి, మాధురి, శ్రీజ, రిషిత, సహస్ర, పూర్ణిమ, గౌతమ్ అకిరానందన్, వరుణ్ కుమార్, హర్షిత్, అభినవ్, జోసెఫ్, గణేష్, విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## కందికొండలో రోడ్డు భద్రత నిబంధనలు, మత్తు వ్యసనాలపై కఠిన చర్యలు.



**డోర్నకల్ మార్చి 24 సూర్యా న్యూస్:-** సిరోల్ పోలీస్ స్టేషన్ పరిధి కందికొండ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ భద్రత, ప్రజల ప్రాణాల రక్షణ, యువత భవిష్యత్తు దృష్ట్యా పోలీస్ అధికారులు గ్రామస్తులతో కలిసి ఘాటైన తీర్మానాలు చేశారు.ఈ గ్రామ సభకు మరిపెడ సిఐ రాజకుమార్ ముఖ్య అతిథిగా హాజరై, సీరోల్ ఎస్సై గండ్ర సంతోష్ తో కలిసి గ్రామస్తులను చైతన్యపరిచారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు గ్రామంలోకి వచ్చే వారు, వెళ్లే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా గ్రామంలోని ప్రతి వార్డులో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రతను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించారు. గ్రామంలో జరిగే ప్రతి కదలికపై నిఘా ఉంచి నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై గ్రామస్థులు గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. "కందికొండను గంజాయి రహిత గ్రామంగా తీర్చిదిద్దుదాం" అనే నినాదంతో గ్రామస్తులందరూ ఏకమయ్యారు. యువత మత్తు బారిన పడకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సిఐ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని తీసుకున్న తీర్మానాలకు పూర్తి మద్దతు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజా భద్రత కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

## ఏప్రిల్ 2న వీరా హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ

**వీర హనుమాన్ విజయాత్ర పోస్టర్ ఆవిష్కరణ**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 24 సూర్యా న్యూస్** ఏప్రిల్ రెండో తేదీన భువనగిరి పట్టణంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి గిసా ఆనంద్ పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలోని ఎంఎన్ఆర్ గార్డెన్స్ లో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం వర్కింగ్ ప్రెసిడెంట్ పోల శ్రీనివాస్ గుప్తా అధ్యక్షతన జరిగిన వీర హనుమాన్ విజయాత్ర ర్యాలీ సన్నాహక సమావేశం నిర్వహించి, పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గీస ఆనంద్ మాట్లాడుతూ, త్యాగమయ జీవితంలో మానవ సమాజానికి ఆదర్శమూర్తిగా కొనియాడబ డుతూ చిరంజీవిగా నిలిచిన వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ సందర్భంగా ధర్మ రక్షణలో హనుమంతుడు చూపిన దారిలో రామరాజ్య స్థాపనకై అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా బజరంగ్ దళ్ కన్వీనర్ బింగి భరత్ కుమార్ మాట్లాడుతూ, హనుమంతుడిని ఆదర్శంగా తీసుకొని భువనగిరి పట్టణంలో ఏప్రిల్ 2 తేదీన జరగబోయే ర్యాలీలో నేటి యువత కదిలి వచ్చి శక్తి ప్రదర్శన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ముస్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్,వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్,ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ బాదం ప్రకాష్ జి, విభాగ్ సహకార్యవహ తాడెం పాండుజి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్,టిఆర్ఎస్ కౌన్సిలర్ నాకోటి నరేష్ హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి దేవరకొండ నరసింహ చారి విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పసుపునూరి మనోహర్ సుక్కల శ్రీశైలం యాదవ్, కోశాధికారి చామ రవీందర్,జిల్లా, సామాజిక సమరసత ప్రముఖ్ కేమోజు మల్లికార్జున చారి,లీగల్ కన్వీనర్ సెల్వేరు సత్సంగ్ ప్రముఖ్, పెద్దగాని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు కందికొండ సహాదేవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, సుర్వి శ్రీనివాస్, ఉడుత భాస్కర్, సత్సంగ్ ప్రముఖ్ వాళ్ళబోజు సతీష్, బజరంగ్ దళ్ పాదరాజు మనోజ్, మేకల భాను, జిల్లా గౌరక్ష ప్రముఖ్ నమిలే నవీన్, తదితరులు పాల్గొన్నారు

## రబీ వరి ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి**

**ఏ రోజు వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోలు చేయాలి**

**ధాన్యానికి సరిపడా లారీలు ఉండాలి**

**మిల్లర్లు ఏ రోజు ధాన్యాన్ని ఆ రోజే దిగుమతి చేసుకోవాలి**

**ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు పని చేయాలి**



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 24 సూర్యా న్యూస్** రబీ సీజన్ కి సంబంధించి వరి ధాన్యం కొనుగోలు నిర్వహణ ప్రక్రియను సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం మినీ మీటింగ్ హాల్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వ్యవసాయ, మార్కెట్, రవాణా, గ్రామీణాభివృద్ధి, కో-ఆపరేటివ్, మిల్లర్లు తదితర శాఖల అధికారులతో రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కేంద్రాలకు వచ్చే ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలన్నారు.అన్ని కేంద్రాల్లో ప్రభుత్వ నియమనిబంధనలకు అనుగుణంగా త్రాగునీరు కరెంటు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాల నిసూచించారు. కేంద్రాలకు ఏ రోజు వచ్చే ధాన్యం అదే రోజు కొనుగోలు జరిగి, అదేరోజు మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లర్లు లోడింగ్ ధాన్యం ను వెంటనే తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలుకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే టార్పాలిన్లు, ధాన్యాన్ని తూర్పార పట్టే యంత్రాలు, గన్నీ సంచులు, వెయింగ్ మెషీన్ లు, తదితరాలు పరికరాలు అన్నీ కొనుగోలు కేంద్రాలలో సరిపడా అందుబాటులో ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన బృందాల చే ఆకస్మిక తనిఖీలు చేపట్టి కొనుగోలు ప్రక్రియ ను పర్యవేక్షణ చేయాలన్నారు ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,సివిల్ సప్లై మేనేజర్ హరి కృష్ణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సివిల్ సప్లై అధికారి రోజారాణి, జిల్లా వ్యవసాయ అధికారి రమణ రెడ్డి, జిల్లా తూనిక, కొలతల అధికారి వెంకటేష్, జిల్లా రవాణా అధికారి సాయి కృష్ణ, జిల్లా కోపరేటివ్ అధికారి మురళి, మిల్లర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల హామీ నిలబెట్టుకున్న సర్పంచ్

**ఎర్ర కాలువపై మోరి నిర్మాణానికి శంకుస్థాపన**



**డోర్నకల్ మార్చి 24 సూర్య న్యూస్ :-** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నట్టు మరోసారి నిరూపించారు బిల్యాయా నాయక్ తండా గ్రామ సర్పంచ్ బానోత్ లలిత నెహ్రూ నాయక్. తండా పరిధిలోని ఎనుకాల ప్రాంతంలో ఉన్న ఎర్ర కాలువపై మోరి (కల్వర్ట్) నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. కాలువపై మోరి నిర్మాణం లేకపోవడంతో స్థానిక ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, ఎన్నికల సమయంలో ఈ సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు పనులు ప్రారంభించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోత్ లలిత నెహ్రూ నాయక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులు కొనసాగిస్తామని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకే ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేబీ హుస్సేన్ నాయక్, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ మంగ్య నాయక్, గ్రామ కార్యదర్శి రమేష్, బానోతు శ్రీను నాయక్, అర్జున్ చౌహాన్, మాజీ ఉపసర్పంచ్ మత్రూ, కేలుతు రెడ్డి, గుగులోతు నరేష్, కేలోతు లచ్చిరాం, బోడ నరేష్, బానోతు శ్రీను, కేలోతు బూభు, లక్ష్మణ్ రాజు తదితరులు పాల్గొన్నారు. మోరి నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం కావడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తొలగిపోతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కలుపు మందు నిరోధిక పత్తి హెచ్ టి విత్తనాల సాగువలన దుష్పరిమాణాలు




**ఆలేరు మార్చు 24: సూర్య న్యూస్ :-** ఆలేరు మండల కేంద్రంలోని కొలనుపాక రైతు వేదిక నుండి రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి రైతులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రైతులకు యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల కలిగే నష్టాలపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా కలుపు మందు నిరోధిక పత్తి విత్తనాలను హెచ్ టి కాటన్ ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని, ఎవరైనా అటువంటి విత్తనాలు అమ్మిన, కొన్న చట్టరీత్య శిక్షారులని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతే మైసయ్య, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, సెర్చికల్చర్ ఆఫీసర్ రాజ నరేందర్, ఏ ఈ ఓ శివకుమార్, రైతులు మాధవరెడ్డి, రమేష్, వేణుగోపాల్, నరేందర్, మల్లయ్య, సోమిరెడ్డి, పాల్గొన్నారు,

## మెరుగైన వైద్యం సేవలను అందించడం అభినందనీయం : సర్పంచ్ కంతిమధు



**ఆలేరు మార్చు 24 సూర్య న్యూస్ :-** ఆలేరు మండల కేంద్రంలోని సారాజుపేట గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రామస్థాయి లోని మెరుగైన వైద్యం సేవాలు అందించడం అభినందనీయమని శారాజిపేట గ్రామ సర్పంచ్ కంతి మధు అన్నారు. సోమవారం మండలంలోని సారాజుపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు ఆరోగ్యం పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని తెలిపారు. బిపి, షుగర్ వంటి సాధారణ పరీక్షల తోపాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హైమావతి, డాక్టర్ విజయ, రాసి కవిత, అత్రమ్, శ్రీలక్ష్మి, అశ్విత్, ఉప సర్పంచ్ దూడల శ్రీధర్ గౌడ్, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దూడల అనిత, వార్డు సభ్యులు పెండ్యాల నాగరాజు, దూడల సుమలత సంతోష్, పుట్టల సునీత, కంతి, బాలరాజ్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు , బాకాయి వెతనాలు వేంటనే చెల్లించాలి.



- జిల్లా వ్యాప్తంగా భారీగా తరలిన ఆశ వర్కర్లు
- ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్నా ధర్నకు మద్దతు తెలిపిన
- మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి

**కమాలాపూర్ మార్చి 24 సూర్య న్యూస్ :** కమాలాపూర్ మండల కేంద్రం నుండి ఆశ వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హన్మకోండ కలెక్టర్ కార్యాలయంలో ధర్నాలో పాల్గోన్నారు. గత15 రోజుల నుండి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్ల సంఘం (బిఆర్టియు అనుబంధ) సంఘం బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షులు కాల్వల లలిత ఆధ్వర్యంలో ఏకశిలా పార్కు నుండి భారీ ప్రదర్శన నిర్వహించి వరంగల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ధర్నాకు మద్దతుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో 18 వేల కనీస వేతనం ఇస్తామని ,ఉద్యోగ భద్రత కల్పిస్తామని మయా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన ఆ దిశగా చర్యలు లేవని మొన్న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఆశా వర్కర్లకు ఒక రూపాయి కేటాయించకుండా 18 వేల రూపాయల వేతనం ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. జిల్లాలో ఇద్దరు మహిళల మంత్రులు ఉన్న ఆశ ఆడబిడ్డలు రోడ్లమీదకి వస్తున్న వారికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉంటే వారి కుటుంబాల జీవనం కొనసాగడం ఎలా అని ప్రశ్నించారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు బీఆరెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బండారి మంజుల బిఆర్టియు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రవి ,వరంగల్ బిఆర్టియు జిల్లా నాయకులు పాలడుగుల రమేష్, నాయకులు మహేశ్వరి, సంధ్య ,లత, అనిత, సాలమ్మ, వసుమతి, మంజుల, సునీత ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## కురవిలో డాక్టర్ అవిరె రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**డోర్నకల్ మార్చి 24 సూర్యా న్యూస్:-** కురవి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్ రావు కుమారుడు, యువ వైద్యుడు డాక్టర్ అవిరె రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రముఖులు కలిసి రాజేష్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు అందజేశారు. ఎంబిబిఎస్ పూర్తి చేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో మెడికల్ పీజీ ప్రవేశ పరీక్షలకు సిద్ధమవుతున్న డాక్టర్ రాజేష్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని పలువురు ఆకాంక్షించారు. గ్రామానికి సేవ చేసే మంచి వైద్యుడిగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్, కురవి ఆలయ ధర్మకర్త బాలగాని శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ కురవి గ్రామ పార్టీ అధ్యక్షుడు, మాజీ వార్డ్ సభ్యుడు కొణతం విజయ్, తిర్మలాపురం మాజీ సర్పంచ్ కొర్ని రాంబాబు, కాంగ్రెస్ నాయకులు బండారి సూర్యనారాయణ, కొర్ని అనీల్, బండారి వీరన్న, కొణతం కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు డాక్టర్ రాజేష్ సేవాభావం, కృషి ప్రశంసనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో భజన సప్తాహం



**రామగిరి మార్చి 24 సూర్య న్యూస్:-** రామగిరి మండలం కల్వచర్లలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న భజన సప్తాహం కార్యక్రమంలో భాగంగా 6వ రోజు భజన కార్యక్రమం భక్తి భావంతో జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేండ్ల శారద పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ భజన కార్యక్రమంలో కల్వచర్ల శ్రీ సత్య సాయి భజన మండలి కన్వీనర్ నూక రమేష్, జైపూర్ మండలం బెజ్జాల గ్రామానికి చెందిన హనుమాన్ సాయి భజన మండలి భజనపరులు గుజ్జేటి నారాయణ, ఏపూరి రాజేశ్వర్ రావు, గాడిపెల్లి రమేష్, పల్లె సతీష్ గౌడ్, మంతెన ఉదయ్ కిరణ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి గీతాలతో ఆలయాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. అనంతరం సర్పంచ్ రేండ్ల శారద, శివరామ కృష్ణ భజన మండలి, హనుమాన్ సాయి భజన మండలి భజన పరులను మర్యాద పూర్వకంగా సన్మానించారు.

## స్వర్ణ గిరిలో శేష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ రాములవారు

### ఆదిశేషుని మహిమను ప్రతిభంబించే ఈ వాహన సేవలో శ్రీరామచంద్రమూర్తి దివ్యదర్శనం



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 24 సూర్యా న్యూస్** భూలోక వైకుంఠంగా విరాజిల్లుతున్న స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహితమవుతున్న దివ్య మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు సాయంత్రం శ్రీ రాములవారు పెద్దశేష వాహనంపై అత్యంత వైభవంగా మాడ వీధులలో ఊరేగి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఆదిశేషుని మహిమను ప్రతిబింబించే ఈ వాహన సేవలో శ్రీ రామచంద్ర మూర్తి దివ్య అలంకారాలతో విరాజిల్లుతూ, భక్తులను కటాక్షిస్తూ క్షేత్ర వీధులలో విహరించారు. వేదఘోషలు, మంగళ వాద్యాల నాదాలు, గోవింద నామస్మరణల మధ్య ఈ దివ్య విహారం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత మహోన్నతంగా మార్చింది.అనేక ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు మాడ వీధులను నింపుకొని, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుంటూ హారతులు సమర్పించి తమ భక్తిని వ్యక్తపరిచారు. పెద్దశేష వాహనంపై స్వామివారి దర్శనం భక్తుల హృదయాలలో అపారమైన ఆనందాన్ని నింపింది. శ్రీవారి కృపాకటాక్షాలు సమస్త భక్తజనులపై ప్రసరించి, సర్వలోక మంగళం చేకూరాలని దేవస్థానం హృదయపూర్వకంగా ప్రార్థిస్తోంది.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాల పంపిణి



**రామగిరి మార్చి 24 సూర్య న్యూస్:-** రామగిరి మండలం కల్వచర్లలో మంగళవారం పశు వులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ రేండ్ల శారద ప్రారంభించారు. పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు టీకాలు వేసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పశువైద్యశాల సిబ్బంది గ్రామంలోని ఆవులకు, గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేండ్ల శారద మాట్లాడుతూ పశువులను వ్యాధుల నుండి రక్షించేందుకు రైతులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఎల్వో నారాయణ, గోపాలమిత్రలు కుమార్, శ్రీనివాస్, విజయ్, అసిస్టెంట్ విఎల్ఓ అత్తే మల్లికార్జున్, స్థానిక రైతులు వైట్ల సాయిరాం, నాగేశ్వర్ రావు, ఫణి చంద్ర, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ



**రామగిరి మార్చి 24 సూర్య న్యూస్:-** రామగిరి మండలం లద్నాపూర్ లో సిసి రోడ్ల నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ వనం రామచందర్ రావు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ జెనరల్ సెక్రటరీ శ్రీను బాబు ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అద్దూరి శ్రీకాంత్, గ్రామశాఖ అధ్యక్షుడు తోగారి చంద్రయ్య, గ్రామ కార్యదర్శి సతీష్, వార్డు సభ్యులు మల్లారపు స్వామి, అద్దూరి శైలజ-సురేష్, తోట్ల శైలజ-సాగర్, దుబాసి విజయ-రంగయ్య, మాజీ సర్పంచ్ బీవీ స్వామి గౌడ్, పిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బండారి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమిల్, రతన్, రాజేశం, తాండ్ర ప్రవీణ్, వేముల సత్యం, పొట్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### అదనపు కలెక్టర్ భాస్కరరావు
### వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలి
### తాజా కూరగాయలతో రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించాలి
### విద్యార్థులు చదువులో ప్రథమ స్థానంలో నిలవాలి



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 24 సూర్యా న్యూస్** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో అధికారులు ,సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తెలిపారు.మంగళవారం అదనపు కలెక్టర్ మోత్కూర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్,విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు. అలాగే పప్పులు, బియ్యం, ఇతర నిత్యావసర సరుకులను పరిశీలించారు. అన్నం సరిగ్గా అవ్వకపోతే వెంటనే సంబంధిత స్పెషల్ అధికారికి తెలియజేసి బియ్యం మార్చుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాల్లో ఎటువంటి రాజీ ఉండకూడదని సంబంధిత సిబ్బందికి కఠినంగా సూచించారు.విద్యార్థులకు సరిపడా భోజనం, పాలు సరైన పరిమాణంలో ఇస్తున్నారా అని అడిగి తెలుసుకొని సమయానికి విద్యార్థులకు ఇవ్వాలన్నారు. వంటగదిలో తయారైన అన్నం, కూరల నాణ్యతను కూడా క్షుణ్ణంగా పరిశీలించి, శుభ్రతతో పాటు రుచికరమైన ఆహారం విద్యార్థులకు అందించాలన్నారు. పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులను పరీక్షలు బాగా రాస్తున్నారా అడిగి తెలుసుకుని ప్రణాళిక బద్ధంగా పరీక్షకు సిద్ధం కావాలని విద్యార్థులకు అదనపు కలెక్టర్ సూచించారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ తనిఖీలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో బిఎస్ఎన్ఎల్ కంటైనర్ దగ్ధం - రూ.20 లక్షల నష్టం



**డోర్నకల్ మార్చి 24 సూర్యా న్యూస్ :-** సీరోల్ మండల కేంద్ర శివారులో ఉన్న బిఎస్ఎన్ఎల్ కంటైనర్ యూనిట్‌లో సోమవారం అర్ధరాత్రి సమయంలో జరిగిన అగ్ని ప్రమాదం కలకలం రేపింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు ఎగిసిపడి, కంటైనర్ పూర్తిగా దగ్ధమైంది.ఈ ఘటనలో సుమారు రూ.20 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు బిఎస్ఎన్ఎల్ ఎస్ డి ఐ లక్ష్మణ్ వెల్లడించారు. మంటలు తీవ్రంగా వ్యాపించడంతో లోపల ఉన్న పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.ఈ అగ్ని ప్రమాదం కారణంగా సీరోల్ మండలంలో ఇంటర్నెట్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే, ఈరోజే మరమ్మత్తులు పూర్తి చేసి ఇంటర్నెట్ సేవలను పునరుద్ధరిస్తామని బిఎస్ఎన్ఎల్ అధికారులు తెలిపారు.ఇంటర్నెట్ సేవలు అంతరాయం కలిగినందుకు వినియోగదారులకు క్షమాపణలు తెలుపుతూ, బిఎస్ఎన్ఎల్ ఎస్ డి ఈ లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనతో విద్యుత్ భద్రతా చర్యలపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఆన్లైన్ ద్వారానే ఇసుక రవాణా

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 24 సూర్య న్యూస్** జిల్లాలో ఇసుక సరఫరా పూర్తి గా ఆన్లైన్ ద్వారా నే చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సంబంధిత అధికారులకు సూచించారు.మంగళవాం కలెక్టరేట్, వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ జిల్లాలో ఇసుక సరఫరా, వినియోగం, నిల్వలు, రవాణా తదితర అంశాలపై ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల అవసరాల కోసం, ప్రభుత్వ అవసరాల కోసం అవసరమైన ఇసుక ను పూర్తి గా ఆన్లైన్ విధానం లోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు కచ్చితంగా పాటించడంతో పాటు, అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు.ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే, ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి,అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రవికుమార్, ఇరిగేషన్ యస్ ఈ రవీందర్ , జిల్లా రవాణా అధికారి సాయికృష్ణా,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సులబ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**రామగిరి మార్చి 24 సూర్య న్యూస్:-** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సులబ్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సులాబ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కోరారు. ఈ మేరకు మంగళవారం సింగరేణి సి అండ్ ఎండి, సెంట్రల్ లేబర్ అధికారిని కలిసి వినతి పత్రం అందించి మాట్లాడారు. సింగరేణిలో సుమారు 213 సులబ్ కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి చట్టపరంగా రావలసిన ఏరియాస్, బోనస్, పిఎఫ్, ఈఎస్ఐ తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సులభ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) వర్కింగ్ ప్రెసిడెంట్ డి. బ్రహ్మానందశీ పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ నాయకులు ముందస్తు అరెస్టు



**ఆలేరు మార్చి 24 సూర్యా న్యూస్ :-** ఆలేరు పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలంటే మనం చూస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలిపించిన నేపథ్యంలో ఆలేరు మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఎస్వీ పార్టీ నాయకులు పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎండి జమీల్, పత్తి, వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించిందని, సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రస్మాజికమని మండిపడ్డారు.

## వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కురవి కాంగ్రెస్ నాయకులు

**డోర్నకల్ మార్చి 24 సూర్యా న్యూస్:-** హైదరాబాద్‌లో రాజ్యసభ సభ్యుడు వేమ్ నరేందర్ రెడ్డిని కురవి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్, కురవి దేవాలయ చైర్మన్ కొర్ను రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు బండి శ్రీనివాస్ గౌడ్‌లు పుష్పగుచ్ఛం అందజేసి ఆయనను సన్మానించారు. ఈ భేటీలో కురవి మండలంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై చర్చించినట్లు నాయకులు తెలిపారు. మండల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యుని దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమ్ నరేందర్ రెడ్డి నాయకులతో సానుకూలంగా స్పందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం.



# న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తా

**రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముద్దసాని సహోదర రెడ్డి**

**హనుమకొండ జిల్లా న్యాయవాదుల ఘన సన్మానం**

**హనుమకొండ టౌన్ మార్చి 24 సూర్య న్యూస్:-** సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తిలో కొనసాగుతున్న న్యాయవాదుల రక్షణ, సంక్షేమం కోసం కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ముద్దసాని సహోదర్ రెడ్డి అన్నారు. హోరా హోరీగా జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి గెలిచిన ఏకైక నాయకుడు ముద్దసాని సహోదర్ రెడ్డికి హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాలతో, ఫోటోలు బహుకరించి మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సహోదర్ రెడ్డి మాట్లాడుతూ 45 సంవత్సరాల నా న్యాయవాద వృత్తిలో ఎన్నో పదవులను అనుభవించి న్యాయవాదుల హక్కుల కోసం పోరాడానని, న్యాయవాదుల సంక్షేమం, రక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి న్యాయవాదుల సంక్షేమ నిధిని పెంచుతాననని, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ కోసం కృషి చేస్తానని, 41 సి ఆర్ పి సి వల్ల న్యాయవాదులతో పాటు సామాన్య ప్రజలకు చాలా నష్టం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వంలోని ఎమ్మెల్యే, మంత్రులతో చర్చించి 41 సి ఆర్ పి సి ఎత్తివేసేందుకు కృషి చేస్తానని, కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే వారు వృత్తిలో నిలదొక్కుకునేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు.




ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ మాట్లాడుతూ వరంగల్ నుండి 11 మంది పోటీ చేయగా ఏకైక వ్యక్తి సహోదర్ రెడ్డి గెలిచి పోరాట జిల్లా వరంగల్ ప్రతిష్టను కాపాడాడని అన్నారు. తనకున్న అనుభవంతో రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ కావాలని, రెండు తరాల న్యాయ వ్యవస్థకు సాక్షిగా నిలిచిన సహోదర్ రెడ్డి న్యాయవాదుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని అన్నారు. బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో మహిళా బార్ హాల్ లో జరిగిన సన్మానంలో సహోదర రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా నుండి మహిళలు కూడా బార్ కౌన్సిల్ కు పోటీ చేసి గెలవాలని, అందుకు నా సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త రవి, ఉపాధ్యక్షులు రమేష్, సంయుక్త కార్యదర్శి అంబేద్కర్, బార్ అసోసియేషన్ నాయకులు వేద కుమారి, స్వాతి, న్యాయవాదులు అంబరీష్ రావు, చిల్లా రాజేంద్రప్రసాద్, శ్యాం సుందర్ రెడ్డి, గంగాదర్ రావు, చిదంబర్ నాథ్, శ్రీధర్ రెడ్డి, చకిలం ఉపేందర్, సాయిని నరేందర్, నాగేంద్ర, కళకోట్ల నిర్మల జ్యోతి, రత్న మంజుల, సుశీల, స్వప్న, వనజ, పద్మావతి, టి సి సుజాత, జన్ను పద్మ, రజని, భాగ్య, రమాదేవి, అనిత, జన్ను ప్రభాకర్, సన్నీ, నారాయణ రావు, రాహుల్, లోకేష్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కార్మికుల సమస్యలపై పోరాటానికి పిలుపు జి. నాగయ్య




**డోర్నకల్ మార్చి 24 సూర్యా న్యూస్ :-** కురవిమండల కేంద్రంలో జరుగుతున్న ఉపాది హామీ పనులను పరిశీలించేందుకు జి నాగయ్య సందర్శించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో ఇటీవల జరిగిన మార్పులు, వాటి వల్ల కార్మికులకు ఎదురవుతున్న ఇబ్బందులు, వేతనాల ఆలస్యం, పని రోజుల కొరత వంటి సమస్యలను ఆయన లోతుగా చర్చించారు. కార్మికుల కష్టాలు విని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఇకపై కార్మిక హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తూ, అవసరమైతే ఆందోళనల మార్గంలో ముందుకు సాగుతామని హెచ్చరించారు. ఉపాధిహామీ పథకం నిజంగా పేదల సంక్షేమానికి ఉపయోగపడాలంటే అమలు విధానంలో మార్పులు రావాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులు తమ సమస్యలను నాయకులకు వివరించగా, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికుల హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం అవుతుందనే సంకేతాలు ఈ సమావేశంతో స్పష్టమవుతున్నాయి.

## వ్యవసాయ యాంత్రికరణలో ముందడుగు రైతులకు డ్రోన్ పంపిణీ

**ఆధునిక సాంకేతికతతో ఖర్చు తగ్గింపు, దిగుబడి పెంపు లక్ష్యం**



**శంకర్‌పల్లి మార్చి 24 సూర్య న్యూస్:** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య వ్యవసాయ రంగ అభివృద్ధికి మరో ముందడుగు వేస్తూ రైతులకు అగ్రికల్చర్ డ్రోన్‌ను పంపిణీ చేశారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రికరణ పథకంలో భాగంగా షాబాద్ రైతు ఫుడ్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌కు రాయితీపై డ్రోన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో వినియోగించడం ద్వారా రైతుల ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. డ్రోన్ సాంకేతికతతో ఎరువులు, పురుగుమందులు సమర్థవంతంగా పిచికారీ చేయవచ్చని, ఇది సమయాన్ని ఆదా చేయడమే కాకుండా రైతులకు లాభదాయకమని పేర్కొన్నారు. రైతులు ఇలాంటి ఆధునిక పరికరాలను వినియోగించి వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, రైతులు, వ్యవసాయ అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కీలకం

**ర్యాలీ నిర్వహించిన వైద్య సిబ్బంది**




**శంకర్ పల్లి మార్చి 24 సూర్య న్యూస్** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ)లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, సమయానికి పరీక్షలు చేయించుకోవడం, పూర్తిస్థాయి చికిత్స తీసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు మరియు మందులు అందిస్తోందని తెలిపారు. అనంతరం "టిబి ముక్త్ భారత్" లక్ష్యాన్ని సాధించేందుకు పిహెచ్‌సీ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అవగాహన పెంచాలని, లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేవతి రెడ్డి, టంగుటూరు ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో టిబి వ్యాధిపై అవగాహన పెంపొందించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని వైద్యులు తెలిపారు.



## గ్లోబల్ సైన్స్ అండ్ స్పేస్ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయండి

**-కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్**



**రామగిరి మార్చి 24 సూర్య న్యూస్:-** రామగిరి మండలం కల్వచర్ల పంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఇస్రో, కేఐ లాబ్స్ వారి సహకారంతో బుధవారం ఉదయం 10:00 గం:నుండి సాయంత్రం 4 గంటల వరకు గ్లోబల్ సైన్స్ అండ్ స్పేస్ ఎగ్జిబిషన్ ను నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ ఎగ్జిబిషన్లో ఇస్రో హెడ్ స్టూడెంట్, పబ్లిక్ అవుట్ రీచ్ డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటున్నట్టుగా తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఇస్రో వారి స్పేస్ ఆన్ వీల్స్ బస్ తీసుకురానున్నారు. ఈ కార్యక్రమాన్ని రామగిరి మండల పరిధిలోగల అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు సుమారు 1000 మంది తిలకించే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రామగిరి మండలంలో గల ప్రజలు, విద్యార్థులు ఈ గ్లోబల్ సైన్స్ ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**అశ్వాపురం మార్చి 24: సూర్య న్యూస్:-** మండల పరిధిలోని మొండికుంట గ్రామపంచాయతీలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తూ, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సంగు కిరణ్ దశదిన కర్మలకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మద్రి మల్లారెడ్డి 5 వేల రూపాయలు మృతుడి తండ్రికి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే రిటైర్డ్ ఇంటిలిజెంట్ ఏఎస్ఐ కాసర బాధ శ్రీను వాస్ కూడా 4000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాడు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మొండికుంట ఉపసర్పంచ్ చలమల్ల శివ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాటి మన్మధ రెడ్డి, అంబటి కర్ర శ్రీను, వెంగళ బిక్షం రెడ్డి,రామగిరి భాస్కర్, కాసరబాద సంతోష్, రామాచారి పాల్గొన్నారు.

## మరకత శివుడికి ప్రాణమట్టం వెండి కవచం అందజేసిన దాతకు ఘన సన్మానం



**శంకర్‌పల్లి మార్చి 24 సూర్య న్యూస్:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో ఉన్న పురాతన బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రాణమట్టం వెండి కవచ ప్రతిష్ఠ పూజా కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన దాత రాపోలు లీలావతి సుమారు 10 కిలోల వెండితో ఈ కవచాన్ని తయారు చేయించి స్వామివారికి సమర్పించారు. ఆమె ప్రతి నెల తన పెన్షన్ నగదును వినియోగిస్తూ ఈ సేవా కార్యక్రమాన్ని పూర్తి చేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త వీడియో రావు, ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు, గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, అర్చకులు సాయి శివ, ప్రమోద్, ఫణింద్రలు లీలావతిని పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించారు. లీలావతి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం మరిన్ని దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతియాదవ్



**రామగిరి మార్చి 24 సూర్య న్యూస్:-** రామగిరి మండలం రత్నాపూర్ కు చెందిన ఉడుత మల్లయ్య బుధవారం మృతి చెందగా పార్థివ దేహానికి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రత్నాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మల వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కండెపోషం, జీకే యాదవ్, కొండ అంజయ్య, కొప్పుల రామచంద్రరావు, కనవేన సదానందం, కండె గట్టయ్య, బుద్ధార్తి శ్రీనివాస్, అంగూరి రమేష్, ఉడుత అనిల్, మెరుగు ఐలయ్య, ఉడుత ఐలయ్య, ధర్మల సంజీవ్ కుమార్, రేగళ్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ కొరతతో పంపుల వద్ద రద్దీ

**పరిమిత సరఫరాతో ఇబ్బందులు**

**ఎదుర్కొంటున్న వాహనదారులు**

**క్యాన్లలో నిల్వ చేసేందుకు**

**పెట్రోల్ కోసం పరుగులు**

**రాత్రివేళల్లో కూడా తగ్గని వాహనాల క్యూలు**

**శంకర్‌పల్లి మార్చి 24 సూర్య న్యూస్** శంకర్‌పల్లి మండలంలో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్ర స్థాయికి చేరుకుంది. సరఫరా లోపంతో స్థానిక పెట్రోల్ బంక్‌ల వద్ద వాహనదారులు భారీగా బారులు తీరుతున్నారు. రాత్రి వేళల్లో కూడా బైక్‌లు, కార్లు, సరుకు వాహనాలు క్యూల్లో నిలబడి గంటల తరబడి ఇంధనం కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. కొంతమంది వాహనదారులు భవిష్యత్ భయంతో ప్లాస్టిక్ క్యాన్లు, డబ్బాల్లో పెట్రోల్ నిల్వ చేసుకునేందుకు పరుగులు తీస్తున్నారు. ఇంధనం పరిమితంగా మాత్రమే అందించడం వల్ల ఒక్కో వాహనానికి కొంతమేర మాత్రమే పంపిణీ జరుగుతోంది. దీని కారణంగా అత్యవసర పనులు కూడా ఆలస్యమవుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రద్దీ కారణంగా కొన్నిచోట్ల వాగ్వాదాలు చోటుచేసుకుంటూ పరిస్థితి ఉద్రిక్తంగా మారుతోంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజల ఆగ్రహం మరింత పెరిగే అవకాశం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంధన సరఫరా సమస్యపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని, సరఫరాను సాధారణ స్థితికి తీసుకురాకపోతే పరిస్థితి నియంత్రణ తప్పే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని వాహనదారులు స్పష్టం చేస్తున్నారు.





## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ మార్చ్ 24 సూర్య న్యూస్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిది మందికి మంజూరైన రూ.4,50,000 విలువైన చెక్కులను షాపూర్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్న రాజేష్ కుమార్, లావు సప్న, శ్రీలేఖ, ముద్దుల బాబు, మహమ్మద్ హుస్సేన్, మాధవి, చిన్న స్వామి, విశాలాక్షి కు మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది నిరుపేదలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని, నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ సిబ్బందికి అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# క్షయ వ్యాధి పై ప్రజలలో అవగాహనను పెంచాలి





### జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు పటిష్ట చర్యలు

**హైదరాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 24 సూర్య న్యూస్ :-** క్షయ వ్యాధి పట్ల ప్రజలలో ఎక్కువగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హరిచందనా దాసరి అన్నారు. మంగళవారం టి.బి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించినట్లయితే నయం చేయవచ్చని తెలిపారు. 100 రోజుల పాటు క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని గుర్తించిన స్లం కాలనీలలో కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టి.బి ముక్త్ భారత్ అభియాన్- 100 రోజుల కార్యక్రమం మొదటి దశను హైదరాబాద్ జిల్లాలో లో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మొదటి దశలో క్షయ వ్యాధి రోగనిర్ధారణ పరీక్షలు చేపట్టి 22 వేల మంది టి.బి బాధితులను గుర్తించడం జరిగిందని తెలిపారు. మొదటి దశలో స్క్రీనింగ్ క్యాంపు లను విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులు, డాక్టర్లు, సిబ్బందిని అభినందించారు. తదుపరి గుర్తించిన రోగులకు సరైన చికిత్స అందించడం అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. నిర్దేశించిన ఆరు నెలల ప్రోటోకాల్ పాటిస్తూ, రోగుల ఆరోగ్యం, మెరుగుదలను గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏ ఐ సహాయంతో గుర్తించిన హై రిస్క్ ప్రాంతాలపై దృష్టి పెట్టి, ఈ ప్రాంతాలలో టి.బి కేసులు మళ్ళీ పునరావృత్తం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన ప్రాంతాలలో పరీక్షలు, చికిత్స, అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు అయినట్లయితే వ్యాధి నివారణ మరింత సులభతరం అవుతుందని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగ నిరోధక శక్తి పెంపొందించుకోవచ్చని, సొంత ఆలోచనతో మందులు వినియోగించకూడదని, ప్రజల సౌకర్యార్థం జిల్లాలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖాన, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రులు ద్వారా ఉచితంగా సేవలు అందించడం జరుగుతుందని, వైద్యుల సలహా మేరకు మాత్రమే మందులు వినియోగించాలని తెలిపారు. క్షయ వ్యాధి నివారణలో భాగంగా ఆరోగ్య ఉపకేంద్రాల వైద్యులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వ్యాధి పూర్తిగా నయం అయ్యేవరకు తప్పనిసరిగా వైద్యుల సూచన ప్రకారం మందులను వినియోగించాలని, వ్యాధి నయం అయిన తరువాత వైద్య పరీక్షల నివేదిక అనంతరం వైద్యుల సూచన మేరకు మాత్రమే మందుల వినియోగం ఆపాలని తెలిపారు.

ఇప్పటికే క్షయ వ్యాధిగ్రస్తులకు 3 వేల న్యూట్రిషన్ కిట్లను అందించడం జరిగిందని వచ్చిన క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లు అందించారు. అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వైద్యులు, ఆరోగ్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్షయ నివారణ అధికారి డా.చల్లాదేవి, జాగృతి ఫౌండేషన్ నిర్వాహకులు కిరణ్ కుమార్, డబ్ల్యూ హెచ్ .ఓ కన్సల్టెంట్ మహేష్, వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డే కేర్ సెంటర్ పనులను వారం లో పూర్తి చేయాలి : కలెక్టర్ హరిచందన దాసరి



**హైదరాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 24 సూర్య న్యూస్ :-** మాసబ్ ట్యాంక్ లోని రెడ్ క్రాస్ భవనంలో వయో వృద్ధులకు సంబంధించిన డే కేర్ సెంటర్ ను సందర్శించి చేపట్టిన పనులను పరిశీలించి వారంలో పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే సెంటర్ లోని పలు విభాగాలను, పరిసరాలను పరిశీలించి అధికారులకు పనులపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏ.డి రాజేందర్, రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు భీమీ రెడ్డి, యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు అరుణ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీ - సేవ ఆన్ లైన్ స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్ మార్చ్ 24 సూర్య న్యూస్ :-** టీ - సేవ ఆన్ లైన్ స్కిల్ కేంద్రాల ఏర్పాటుకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా, సిటీల నుండి అర్హత, ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు టీ-సేవ సెంటర్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్రొత్త పాన్ కార్డులు అప్లై, కరెక్షన్ చేయవచ్చు, బస్సు, ట్రైన్, విమానాల టికెట్స్ బుకింగ్స్, బ్యాంకు మనీ ట్రాన్స్ ఫర్లు, ఆధార్ ఆధారిత పేమెంట్ సిస్టం, మైక్రో ఎటిఎం సేవలు, కాష్ డిపోసిట్స్, హెల్త్, బైక్ అండ్ కార్ ఇన్సురెన్సెస్, బిల్లుల చెల్లింపులు, 1,000 కి పైగా స్కిల్ డెవలప్మెంట్ కోర్సుల్లో ఆన్ లైన్ శిక్షణా తరగతుల కు రిజిస్ట్రేషన్, 500 కి పైగా స్కిల్ టెస్ట్ సర్టిఫికేషన్ కొరకు రిజిస్ట్రేషన్, 100 కి పైగా ప్రభుత్వ పరీక్షలకై మాక్ టెస్ట్ లకై రిజిస్ట్రేషన్ మొదలగు ఆన్లైన్ సేవలను వినియోగ దారులకు అందించడం తోపాటు ఆన్ లైన్ లో వివిధ సేవలను అందిచడం ద్వారా అభ్యర్థులు స్వయం ఉపాధి పొందే వీలుంది. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్ ఋఋఋ.ంవఝుశీఅశ్రీఱఅవ.ఱశీఎ ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకునేందుకు చివరి తేదీ ఏప్రిల్ 09.

## సర్దుబాటు మంత్రం..!

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నియోజకవర్గాల పునర్విభజనతో రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం మారనుంది. నియోజకవర్గాల సంఖ్య పెరగనుండడంతో కొత్త తరం నాయకులు తెరపైకి రానున్నారు. నియోజకవర్గాల్లో పాతుకుపోయిన సీనియర్ల తర్వాత ఎన్నికల టికెట్ కోసం ఎదురుచూస్తున్న నేతల్లో కేంద్రం తీసుకున్న నిర్ణయం ఆశలు చిగురింపజేసింది. కేంద్రం చెబుతున్న ప్రకారం రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య 119 నుంచి 179కు, లోక్‌సభ సీట్ల సంఖ్య 17 నుంచి 26కు చేరనుంది. దీంతో 69 మందికి కొత్తగా చట్టసభల్లో ప్రాతినిధ్యం దక్కనుంది. పెరిగిన సీట్ల వల్ల సీట్ల సర్దుబాటు అంశంలో రాజకీయ పార్టీలకు ఉపశమనం కల్పిస్తుందనే అభిప్రాయాలు ఉన్నాయి. ప్రస్తుతం చాలా నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలకు చెందిన సీనియర్ నేతలు పాతుకుపోయి ఉండడం, వారిని ఆ స్థానం నుంచి కదిలించడం పెద్ద సవాలుగా మారడమే ఇందుకు కారణం. ఉదాహరణకు జగిత్యాల సీటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా దశాబ్దాలుగా ఆ పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ ఆయనపై గెలిచారు. ఇప్పుడు సంజయ్ కాంగ్రెస్‌లో చేరడాన్ని సహించని జీవన్‌రెడ్డి పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నారు.

## త్వరలో ఓటర్ ప్రత్యేక సవివర సవరణ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో మార్చ్ 24 సూర్య న్యూస్ :-** మేడ్చల్- మల్కాజ్గిరి కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సవివర సవరణ అవగాహన కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ లిస్ట్ ప్రక్షాళన లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారం లు బూత్ లెవెల్ ఆఫీసర్ ఇంటింటికి తిరిగి అందచేస్తారని, ముందస్తు శిక్షణలో భాగంగా లీడర్షిప్, మోటివేషన్ ట్రైనర్స్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు లకు ఈసీఐ నెట్/బి ఎల్ ఓ యాప్ వాడకం లోని మెలుకువలను, సాంకేతిక అవగాహన కల్పించారు. నియోజికవర్గం వారీగా సూపర్వైసర్స్ , బూత్ లెవెల్ ఆఫీసర్స్, రాజకీయ ప్రతినిదులు లకు రెండు రోజుల పాటు ఓటర్ ప్రత్యేక సవివర సవరణ శిక్షణ కార్యక్రమం నిర్వహించబడతుందని, ఈ శిక్షణ అనంతరము బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఇంటింటికి తిరిగి ఓటర్ వివరాలను సేకరిస్తారని తద్వారా నిజమైన ఓటర్లు గుర్తించబడతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ చంద్రావతి, ఆర్డిఓలు రాజేశ్వర్ రావు, శ్యామసుందర్, డిఎల్‌పిఎంటి తిరుమలేశ్ , రవీంద్ర చారీ, తహశీలదర్లు, డిప్యూటీ తహశీలదర్లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



### 68 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ మద్యం బాటిళ్ల పట్టివేత



**సిటీ క్రైమ్ బ్యూరో మార్చ్ 24 సూర్య న్యూస్ :-** ఢిల్లీ గోవా ప్రాంతాల నుంచి మద్యం అక్రమంగా రవాణా అవుతుందని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ సి అండ్ డి సిఐలు వెంకటేశ్వర్ రెడ్డి, నాగరాజు సిబ్బంది కలిసి పహాడ్ షరీఫ్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ వాహనాలు తనిఖీల్లో 68 మద్యం బాటిళ్లు ఢిల్లీ, గోవా ప్రాంతాలకు చెందినగా గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న మద్యం బాటిల్ల విలువ రూ.1.36 లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు. పట్టుకున్న మద్యం బాటిల్లను మీర్పేట్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు.

## జేఎన్టీయూ విద్యార్థులకు ఉద్యోగాలు



**రామగిరి మార్చి 24 సూర్య న్యూస్:-** రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు పెద్ద మొత్తంలో ఉద్యోగాలు దక్కాయి. దేశంలో పెద్ద కంపెనీలలో ఒకటైన కంట్రోల్ ఎస్ క్లోడ్ 4 సిలో ఏకంగా 28 మంది విద్యార్థులకు ఉద్యోగాలు దక్కాయి. వీరికి ఒక్కొక్కరికి రూ 5 లక్షల ప్యాకేజీ చెల్లించనున్నట్లు కంట్రోల్ ఎస్ క్లోడ్ 4 సి ఇంచార్జి కామేశ్ కాంపెల్ల పంపిన నియామక పత్రాల్లో పేర్కొన్నారు. కళాశాలలో ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులకు కంట్రోల్ ఎస్ క్లోడ్ 4 సి కంపెనీ ఆన్ లైన్ ద్వారా స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి సాంకేతిక ఇంటర్వ్యూ నిర్వహించారు. చివరగా హెచ్ఐర్ రౌండ్ జరిపి 28 మంది విద్యార్థులనుఎంపిక చేశారు. ఉద్యోగాలు పొందిన వారిలో సివిల్ ఇంజనీరింగ్ 8, మెకానికల్ ఇంజనీరింగ్ 3, ఇఇఇ 2, కంప్యూటర్ సైన్స్, ఎఐఎంఎల్ 14 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఇఇఇకి చెందిన ప్రవీణ్ వికాస్ కు మాత్రం రూ 6 లక్షలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఫైనలియర్ పూర్తయిన వెంటనే ఉద్యోగాల్లో చేరాలని కోరారు. దేశంలో ఎక్కడైనా వీరిని నియమించనున్నట్లు పేర్కొన్నారు. కంట్రోల్ ఎస్ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బి. విష్ణువర్ధన్ మంగళవారం పేరు పేరున అభినందించారు. ఇప్పటి వరకు 150 మందికి క్యాంపస్ ప్లేస్మెంట్స్ వచ్చాయని తెలిపారు. కంట్రోల్ ఎస్ కంపెనీ త్వరలోనే కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాల్లోకి తీసుకునేందుకు రంగం సిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్, ప్లేస్మెంట్స్ ఇంచార్జి కావ్య, పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, ప్లేస్మెంట్ సాధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

### హసన్పర్తి మండల పోలీస్ స్టేషన్ సీఐ వి. చేరాలు




**హనుమకొండ టౌన్ మార్చి 24 సూర్య న్యూస్:-** హనుమకొండ జిల్లా హసన్పర్తి మండల పరిధిలో జరుగు రోడ్డు ప్రమాదాలు దృష్టిలో పెట్టుకొని సీనియర్ ఆఫీసర్ల ఉత్తర్వుల మేరకు పై అధికారుల పర్యవేక్షణలో మండల పరిధిలో మొత్తం పన్నెండు (సైన్ బోర్డ్స్) హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వీటిలో అత్యధికంగా ఆక్సిడెంట్లు జరిగే హనుమకొండ- కరీంనగర్ నేషనల్ హైవే రోడ్డు పై ఎనిమిది, హనుమకొండ నుండి అంబాల వెళ్ళు రోడ్డులో రెండు, ఓఆర్ఆర్ వంగపాడు దగ్గర రెండు ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. వీటి ముఖ్య ఉద్దేశం వాహనదారులు హెచ్చరిక బోర్డులును గమనించి నెమ్మదిగా వెళ్లడం, అదేవిధంగా వాహనదారులు వారి వారి గమ్యస్థలాలను సురక్షితంగా చేరుకోవడమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ వి.చేరాలు, ఎస్సైలు దేవేందర్, గోవర్ధన్ రెడ్డి, సుజిత్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పూడూరు గ్రామంలోని సర్వే నంబర్ 608 లోని స్థలాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో మార్చ్ 24 సూర్య న్యూస్ :-** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిది మేడ్చల్ మండలం లోని పూడూరు గ్రామంలోని సర్వే నంబర్ 608 లో గల స్థలాన్ని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ కు కేటాయింపు కోసం మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. స్థలానికి సంబంధించిన వివరాలను మేడ్చల్ తహసిల్దార్ అదనపు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ తహసిల్దార్ భూపాల్, ఆర్ఐ కుమార్ పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకం సద్వినియోగం చేసుకోవాలి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బ్యూరో మార్చ్ 24 సూర్య న్యూస్ :-** ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకం గృహ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహాలకు శాశ్వత విద్యుత్ పరిష్కారానికి, పర్యావరణ మేలు కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన పథకం కు సంబంధించిన ప్రచారానికి గాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రెవిన్యూ అధికారి చంద్రావతి కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రచార వాహనాన్నిజెండా ఊపి ప్రారంభించినారు. కోటి కుటుంబాలకు లబ్ది చేకూర్చేందుకు లక్ష్యంగా ఏర్పాటైన ఈ పథకం క్రింద గృహ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంటు ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపినారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఈ పథకాన్ని విస్తృతంగా వినియోగించుకుని విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవాలని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు హెల్ప్ డెస్క్ 080-46733622, 46733633 అందుబాటులో ఉంటుందని, టారిఫ్, సబ్సిడీ, అదనపు ఆదాయం లాంటి ఇతర వివరాలకు ఋఋఋ.జూఎంబతీఋుస్త్రష్టుతీ.స్త్రశీఱ.ఱఅ వెబ్సైటు ద్వారా తెలుసుకోవచ్చని రెనెవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజర్ వేణుగోపాల్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సాంబశివ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా చీఫ్ ప్లానింగ్ అధికారి శేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ ఓం ప్రకాష్, విలాస్ రావు, ఆనంద్, సంతోష్, మోహమ్మద్ మజర్ పాల్గొన్నారు.



# హనుమాన్ దేవాలయం ఎదుట
# అపరిశుభ్రతపై నిర్లక్ష్యం





**99 రోజుల ప్రణాళిక ఎక్కడ?**
**మున్సిపల్ అధికారులకు కనిపించడంలేదా?**
**పండుగ సమయానికి ముందే చెత్తతో కూరుకుపోయిన ఆలయ పరిసరాలు**
**డ్రైనేజీ నీటితో దుర్వాసనడ భక్తులు, విద్యార్థులకు ఇబ్బందులు**
**భక్తుల రద్దీ మధ్య అపరిశుభ్రతపై స్థానికుల ఆందోళన**

**శంకర్ పల్లి మార్చి 24 సూర్య న్యూస్** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ కాలనీలో ఉన్న హనుమాన్ దేవాలయం ముందు ప్రాంతం తీవ్ర అపరిశు భ్రతతో కంపుకొడుతోంది. ప్రతిరోజూ భక్తులు, ప్రజలతో రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో రోడ్డుమధ్యలోనే డ్రైనేజీ నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. రోడ్డుకి ఇరువైపులా చెత్త పేరుకుపోవడంతో పాటు నిల్వ నీటి కారణంగా దోమలు విపరీతంగా పెరిగి, కాలనీవాసులు ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారు.ఒకవైపు దేవాలయం, మరోవైపు కాలేజీ భవనాలు ఉండటంతో

ఈ మార్గంలో భక్తులతో పాటు విద్యార్థులు కూడా పెద్ద ఎత్తున రాకపోకలు సాగిస్తున్నారు. డ్రైనేజీ నీరు, చెత్త మధ్యనే విద్యార్థులు ప్రయాణించాల్సి రావడం వల్ల వారి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పండుగ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో భక్తుల రద్దీ మరింత పెరగనుంది. అయినప్పటికీ పరిసరాల్లో శుభ్రత లేకపోవడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది జ్వరాలు, చర్మవ్యాధులతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఘనంగా ప్రకటించిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమం అమలవుతున్నదా లేదా అన్న సందేహాలు ఈ ఘటనతో వ్యక్తమవుతున్నాయి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం ఉన్నప్పటికీ, ఇలాంటి కీలక ప్రాంతాల్లో నెలకొన్న అపరిశు భ్రత మున్సిపల్ అధికారులకు కనిపించకపోవడం పట్ల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతపై బాధ్యత ఉన్న అధికారులు ఎందుకు స్పందించడంలేదని నిలదీస్తున్నారు.

ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే డ్రైనేజీ సమస్యను పరిష్కరించి,


చెత్తను తొలగించి, పరిసరాలను శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

లేనిపక్షంలో రాబోయే పండుగ రోజుల్లో ప్రజలు ఆందోళనకు దిగే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు.






# టీబీ చికిత్సలో ఆయుర్వేదం...
# భారత్ కీలక ముందడుగు



ప్రపంచ క్షయవ్యాధి (టీబీ) దినోత్సవం సందర్భంగా భారత్ ఒక కీలక ముందడుగు వేసింది. టీబీకి అందించే ప్రామాణిక చికిత్స (ఏటీటీ)కు అదనంగా ఆయుర్వేదాన్ని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలపై శాస్త్రీయంగా అధ్యయనం చేసేందుకు ప్రపంచంలోనే తొలి క్లినికల్ స్టడీని ప్రారంభించినట్లు కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. ఇవాళ (మార్చి 24) ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది. బయోటెక్నాలజీ విభాగం, ఆయుష్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈ అధ్యయనాన్ని నిర్వహిస్తున్నాయి. దేశవ్యాప్తంగా ఎనిమిది సంస్థలలో, కొత్తగా క్షయ వ్యాధి నిర్ధారణ అయిన 1,250 మంది రోగులను ఈ పరిశోధన కోసం ఎంపిక చేయనున్నారు. ప్రామాణిక చికిత్సతో పాటు ఆయుర్వేద మందులు ఇవ్వడం వల్ల రోగుల శరీర బరువు, పోషకాహార ఫలితాలు, వ్యాధి తీవ్రత, జీవన నాణ్యత, భద్రత వంటి అంశాలపై ఎలాంటి ప్రభావం ఉంటుందో అంచనా వేయడమే ఈ అధ్యయనం ముఖ్య ఉద్దేశం. ఈ స్టడీ 'హోల్-ఆఫ్-సైన్స్' (సంపూర్ణ విజ్ఞానం) స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. బయోటెక్నాలజీ, ఆయుర్వేదం వంటి శాస్త్రాలను ఏకం చేయడం, మంత్రిత్వ శాఖలు కలిసి పనిచేయడం గొప్ప విషయమని తెలిపారు. డెక్సా, ఎంఆర్ఐ, ఇమ్యూన్ ప్రొఫైలింగ్, మెటబొలోమిక్స్ వంటి అధునాతన సాధనాలను ఉపయోగించి రోగుల శరీరంలో మార్పులను పరిశీలిస్తామని బీఆర్ఐసీ-ఎన్ఐఐ డైరెక్టర్ డాక్టర్ దేబశిస మొహంతి వివరించారు. ప్రపంచంలోని మొత్తం టీబీ కేసుల్లో దాదాపు 25 శాతం భారత్‌లోనే ఉన్నాయని, అయితే గత దశాబ్దంలో దేశంలో క్షయ వ్యాధి 21 శాతం తగ్గిందని మంత్రి జితేంద్ర సింగ్ గుర్తుచేశారు. "క్షయ రహిత భారత్ కోసం సమష్టిగా కృషి చేస్తాం" అన్న ప్రధాని మోదీ మాటలను ఆయన ఉటంకించారు. డయాబెటిస్, టీబీ వంటి వ్యాధులకు మధ్య సంబంధం ఉందని, ఒకటి మరొకదాని తీవ్రతను పెంచుతుందని, అందుకే సమీకృత చికిత్సా విధానాలు అవసరమని ఆయన పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో బాంబు వేస్తే అంతా ఖతం



'అభివృద్ధి అంతా హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమై ఉంది. వికేంద్రీకరణ జరగాలి. అభివృద్ధి అన్ని జిల్లా కేంద్రాలకు విస్తరించాలి' అని సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు కోరారు. 'ఇప్పుడు యుద్ధాల కాలం నడుస్తోంది. ఎవరైనా ఇక్కడ ఒక్క బాంబు వేస్తే హైదరాబాద్ అంతా ఖతమవుతుంది' అన్నారు. బడ్జెట్‌పై చర్చలో ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో అత్యధికులకు ఉపాధి కల్పిస్తున్న ఐటీ రంగంపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడంతో కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని.. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, కంపెనీలు ఉద్యోగుల రక్తం పీలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి, ఆర్టీసీలను ప్రైవేటుపరం చేయాలన్న ఆలోచన కనిపిస్తోందని చెప్పారు. సింగరేణిలో ఒక్కో విభాగం ప్రైవేటుకు అప్పగిస్తున్నారని, ఇప్పుడు బొగ్గు సేకరణ సైతం ప్రైవేటుపరం చేశారన్నారు. ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టి అంతా ప్రైవేటుకే అప్పగిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ కాలంలో జలయజ్ఞం పేరుతో ప్రారంభమైన నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణాలు పాలకులకు ఏటీఏంలుగా మారుతున్నాయని, అనేక ఏళ్లుగా సాగుతున్న ప్రాజెక్టులను ఎప్పుడు పూర్తిచేస్తారని ప్రశ్నించారు. ఇప్పుడున్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలంటే రూ.2లక్షల కోట్లు అవసరమవుతాయని, బడ్జెట్‌లో రూ.22,966 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు మేలు కలిగించేందుకు ఉద్దేశించిన భారీ ప్రాజెక్టు అని, దీనికి దేవుడి పేరు పెట్టినందున పేరు పవిత్రతను కాపాడాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విమర్శలు చేయవద్దన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యాలన్నీ ఆచరణ సాధ్యమేనన్నారు.

# సీట్లు పెరిగితే రాజకీయ పార్టీలకు పండగే!

రాజకీయ పార్టీలు కోరుకున్నట్లుగానేడిలీమిటేషన్‌కు రంగం సిద్ధం అవుతోంది. దీంతో పార్లమెంట్ సీట్లు, అసెంబ్లీ సీట్లు పెరగడం ద్వారా రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనం కలుగనుంది. ఆయా పార్టీలకు మరికొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పునర్విభజన జరితే బాగా ఆనందించేది రాజకీయ పార్టీలు తప్ప ప్రజలు కాదు. ఈ విభజన ద్వారా సీట్లు పెకిగితే ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయ నాయకుల్లో రిజర్వేషన్లు పెట్టాలి. గతంలో ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు మరోమారు ఆ పదవులకు అనర్హులుగా ప్రకటించాలి. ఈ బిల్లులో అలాటి ప్రతిపాదన ఏదైనా పెడితే మంచిది. కేవలం రెండు టర్మ్‌లే పదవి అన్న రూల్ రావాలి. కానీ ఈ చట్టం తెస్తున్నవారు, తేవాలని కోరుకుంటున్న వారంతా పదవులకు అతుక్కుపోయిన వారే. అందువల్ల ఇప్పట్లో ఇది సాధ్యం కాదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు పెరిగితే దేశం మీద మరింత ఆర్థిక భారం పడనుంది. వారి జీతభత్యాలు, పెన్షన్లు తడిసి మోపెడు అవుతాయి. ఇదంతా ప్రజలు కట్టే పన్నులనుంచే చెల్లిస్తారు. కనీసం ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లు లేకుండా చేసినా మంచిదే. రెండేసి పెనషన్లు ముందుగా ఎత్తేయాలి. అదికూడా చేస్తారని అనుకోవడానికి లేదు. దేశం ఏమయినా ఫర్వాలేదు..వీరికి జీతాలు, పెన్షన్లు రావాల్సిందే. అయితే మహిళా రిజర్వేషన్ల వల్ల వారి సీట్లు పెరగడం, వారి ప్ఆరతినిధ్యం పెరగడం ఒక్కటే ఆనందించదగ్గ విషయం. ఇకపోతే దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే.. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా అమలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ బిల్లుల ఆమోదం కోసం శని, ఆదివారాలు కూడా పార్లమెంట్ సమావేశాలు జరిపించాలని, అవసరమైతే సమావేశాలను ఏప్రిల్ 2 నుంచి మరో వారం వరకు పొడిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపును వ్యతిరేకించడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడున్న నియోజకవర్గాల్లో 50 శాతం అదనంగా నియోజకవర్గాలు చేరే అవకాశాలున్నాయి. ఫలితంగా లోక్‌సభ సభ్యుల సంఖ్య 816కు చేరే అవకాశం ఉంది. 816 సీట్లయితే.. అందులో 273 సీట్లు మహిళలకు రిజర్వు అవుతాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే..

తెలంగాణలో లోక్‌సభ సీట్లు 25 లేదా 26కు, అసెంబ్లీ సీట్లు 178 లేదా 179కి పెరిగే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 25 నుంచి 37-38కి, అసెంబ్లీ సీట్లు 262-263కు పెరగొచ్చు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై తెలుగుదేశం, బిజూ జనతాదళ్, వైసీపీ, శివసేన (యూబీటీ), మజ్లిస్ తదితర పార్టీలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో డిలిమిటేషన్ కూడా ఉంది. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలు ఎంతో కాలంగా డీలిమిటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు అన్నీ కూడా 2029 సాధారణ ఎన్నికల నుండి అమలులోకి రానున్నాయి.

ఈ పరిణామంతో ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీల్లో నూతనోత్సాహం నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. నాయకులు కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటారు. బిజెపి కూడా యా రాష్ట్రాల్లో సీట్లు పెరగాలని, తమ ప్రాతినిధ్యం కూడా పెరగాలని కోరుకుంటోంది. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా పావులు కదుపుతోంది.

ఈ క్రమంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు 543 నుండి 816కి పెరుగుతాయి. అన్ని రాష్ట్రాల్లోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి చేరుతాయి. ఇకప ఎపిలో ప్రస్తుతం ఉన్న 175 నుండి 263కి పెరుగుతాయి.ప్రస్తుతం ఉన్న 25 ఎంపి స్థానాలు 38కి పెరుగుతాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నుండి 179కి పెరుగుతాయి.

లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుండి 26కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 లేదా 2027 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ పూర్తి కానుంది. ఆ నివేదిక రాగానే పునర్విభజన పనులను వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పెంపులో అన్యాయం జరుగుతుందనే ఆందోళన ఉంది.

అయితే, అన్ని రాష్ట్రాల్లోనూ సమానంగా 50 శాతం సీట్లు పెంచడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని తగ్గించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రతిపక్ష కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాల స్పందన ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే పెంపుదల అందరూ కోరుకుంటున్నదే కనుక ఇందులో ఏకాభిప్రాయం తప్పకుండా వస్తుంది. మిగా విషయాల్లో కానరాదు.

# 941 కోట్లతో
# డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్

హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ దాకా నాగ్‌పూర్ తరహాలో డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మించనున్నట్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. రూ.941 కోట్లతో నిర్మించే ఈ ఫ్లై ఓవర్‌కు నెల రోజుల్లో కేంద్ర ప్రభుత్వ ఆమోదం తీసుకుంటామని చెప్పారు. ఆర్నెల్లలో టెండర్లు ఖరారు చేసి, పనులు మొదలయ్యేలా చూస్తామన్నారు. మంగళవారం శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. హైదరాబాద్-విజయవాడ ప్రయాణ సమయం రెండున్నర గంటల్లోపునకు తగ్గించేందుకు, ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ మధ్య ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఈ ఫ్లై ఓవర్ ముఖ్యమన్నారు. ఎల్బీనగర్, హయత్‌నగర్ మధ్య 65కిపైగా కాలనీల్లో 10-12 లక్షల జనాభా నివసిస్తోందని, ఈ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఈ రెండు ప్రాంతాల మధ్య పరిమిత క్రాసింగ్ పాయింట్లు ఉండటం వల్ల ప్రజలు అదనంగా 2.2 కి.మీ. ప్రయాణించాల్సి వస్తోందన్నారు. నాగ్‌పూర్‌లో 5.6 కి.మీ. పొడవునా కింది భాగంలో సర్వీసు రోడ్డు, మధ్యలో జాతీయ రహదారి, పై భాగంలో మెట్రో రైలు సదుపాయం కల్పించారని, అదే తరహాలో ఇక్కడ 5.5 కి.మీ. పొడవునా డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి ప్రతిపాదించామని తెలిపారు. దీని అంచనా వ్యయం రూ.941 కోట్లు కాగా, కేంద్రం రూ.741 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు భరిస్తాయని చెప్పారు. ఎల్బీ నగర్ నుంచి మల్కాపూర్ వరకు ఆరు లేన్లుగా జాతీయ రహదారి-65 విస్తరణ పనులు సుమారు 80 శాతం మేర పూర్తయ్యాయన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రహదారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. మన్ననూరు వరకు ఇప్పటికే ఆరు లేన్ల రహదారి అభివృద్ధి చేపట్టగా, మన్ననూరు నుంచి శ్రీశైలం వరకు సుమారు 52 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. దీని అంచనా వ్యయం సుమారు రూ.7,600 కోట్లు అని, ఆమోదం కోసం కేంద్రానికి పంపినట్లు తెలిపారు. రాష్ట్రంలో మట్టి రోడ్లు లేకుండా అన్నీ బీటీ రోడ్లు వేస్తామన్నారు. తొలి దశలో రూ.13 వేల కోట్లతో 6092 కి.మీ. మేర ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణం చేపడతామని, ప్రస్తుతం 24 ప్యాకేజీలకు టెండర్లు స్వీకరించి, పరిశీలిస్తున్నారని, మరో 10 ప్యాకేజీలకు వారంలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని వివరించారు. **మేలో హ్యామ్ రోడ్ల పనులు ప్రారంభం!** రాష్ట్రంలో హైబ్రిడ్ యాన్యునిటీ మోడ్(హ్యామ్) విధానంలో చేపట్టే రోడ్ల పనులకు ఎట్టకేలకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ నెలాఖరకు టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని అధికార వర్గాలు చెబుతున్నాయి. కాంట్రాక్టర్లు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్‌లు, బ్యాంకు రుణాలు సమకూర్చుకోవడం మే మొదటి వారానికి పూర్తవుతాయని భావిస్తున్నారు. దీని ప్రకారం మే మూడో వారం నుంచి ఆర్ అండ్ బీ శాఖ పరిధిలోని హ్యామ్ రోడ్ల పనులు ప్యాకేజీల వారీగా ప్రారంభమవుతాయని అంచనా వేస్తున్నారు. రెండు దశల్లో కలిపి రూ.12,063.43 కోట్లతో 6,092 కి.మీ. మేర ఈ రోడ్లు నిర్మించనున్నారు. కాగా, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క నియోజకవర్గం మధిరకు 13 కి.మీ. నిడివితో కొత్త బైపాస్ రోడ్డు నిర్మించనున్నారు. దీనికి దాదాపు రూ.188.76 కోట్లు ఖర్చువుతుందని అంచనా వేసి టెండర్లు పిలిచారు.



EDITED, PUBLISHED AND OWNED BY N.MAHESHWAR REDDY PUBLISHED AT D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYD - 500054, TELANGANA. PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO. 48-549, GANESH NAGAR, CHINTAL, QUTHBULLAPUR, MEDCHAL DIST. HYDERABAD -500 054. RNI TELTEL 2024/90138, CONTACT NO: 8985586689, EMAIL: suryavelugutelanganadesk@gmail.com, Web SITE: www.suryavelugu.com